సాక్షి 24|7

అనంతపురం

మంగళవారం 2-1-2018



జన్మభూమి.. కన్నీరు!

- నేటి నుంచి జిల్లాలో ఐదో విడత జన్మభూమి
- ప్రజాసమస్యల పరిష్కారం అంకెల్లో
- క్షేత్రస్థాయిలో సమస్యలు యథాతథం

2లో▸

సవాళ్లను దీటుగా ఎదుర్కొందాం



జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా విధులు నిర్వర్తిద్దాం. సవాళ్లను దీటుగా ఎదుర్కొని సమర్థవంతంగా పని చేద్దాం. నీతి నిజాయతీతో పాటు పారదర్శకమైన సేవలందించి ప్రజల మన్ననలను చూరగొందాం.

– జీవీజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ



కొత్తకొత్తగా.. అనంతపురంలోని కేఎస్‌ఆర్ కళాశాలలో విద్యార్థినుల సంబరాలు

కేకులు.. బొకేలు.. పూల దండలు.. సందడే సందడి. నాయకుల ఇళ్లు.. అధికారుల కార్యాలయాలు అభిమానులతో పాటు ఉద్యోగులతో కిక్కిరిశాయి. నూతన సంవత్సర శుభాకాంక్షలతో అందరి ముఖాల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. కొత్త ఏడాదిలో ఏ పని చేసినా సంవత్సరమంతా అదే ఉత్సాహం ఉంటుందనే భావన ప్రతి ఒక్కరిలో కనిపించింది. ఆలయాల వద్ద కూడా భక్తిభావం ఉప్పొంగింది. జిల్లా వ్యాప్తంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకల సంబరం అంబరాన్నంటింది.

వివరాలు 7లో▸

కలసికట్టుగా పనిచేద్దాం



జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరం కలసికట్టుగా పనిచేద్దాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసి పాలనలో పారదర్శకతను కనపరుద్దాం.

– వీరపాండియన్, జిల్లా కలెక్టర్

పెద్ద మనుషులు.. చిన్న బుద్ధులు

'మీకు.. దమ్ము లేదా? చేతకాకపోతే సెలవులో వెళ్లిపోండి.' అని ఒకరు.. 'మీ వద్ద లాఠీలు ఉంటే.. మా వద్ద కట్టెలు ఉన్నాయి. పది నిమిషాలు సమయం ఇస్తున్నాం! ఆ తర్వాత ఏం జరుగుతుందో మాకే తెలీదు.' అని మరొకరు.. ఇవే కాదు పత్రికల్లో రాయలేని దుర్భాషలు. ఏకంగా సీఐ ఛాంబర్‌లోకి వచ్చి అధికార పార్టీనేతలు సీఐని బెదిరిస్తే, దారుణంగా దూషిస్తే ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ లేవు. ఇంత జరిగినా పోలీసులు ఎందుకు మౌనం దాల్చారనుకుంటున్నారా? ఎందుకంటే.. ఆ నేత ఊరు తాడిపత్రి. అదొక ప్రత్యేక సామ్రాజ్యం కాబట్టి. అక్కడ రెండే మాటలు. జీ హుజూర్ అనడమా? పెట్టేబేడ సర్దుకుని వెళ్లిపోవడమా? ఇంతటి అరాచక పరిస్థితుల్లో పోలీసుల మాటకు.. చేతలకు 'పవర్' ఉంటుందనుకోవడం పొరపాటే!

– సాక్షి ప్రతినిధి, అనంతపురం



పోలీసు స్టేషన్‌లో జేసీ ప్రభాకర్‌రెడ్డి దురుసు ప్రవర్తన(ఫైల్)

తాడిపత్రిలో రౌడీ రాజ్యం

- అధికార పార్టీ నేతలకు జడిసి చేతులెత్తేసిన పోలీసులు
- సీఐని బూతులు తిట్టినా కేసు నమోదుకు వెనుకడుగు
- ఆత్మరక్షణలో పడ్డ ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు
- నాలుగు నెలలుగా డీఎస్పీ పోస్టు ఖాళీ
- తాడిపత్రిలో పనిచేసేందుకు ఆసక్తి కరువు
- భయభ్రాంతులకు గురి చేసి పబ్బం గడుపుకుంటున్న పెద్దమనుషులు

6లో

జన్మభూమి.. కన్నీరు!

అనంతపురం అర్బన్ :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జన్మభూమి– మా ఊరు' కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు అందజేస్తున్న అర్జీలు అపరిష్కృతంగానే ఉండిపోతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం కంటే... ప్రభుత్వ ప్రచార ఆర్భాటం కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు గత నాలుగు విడతలుగా నిర్వహించిన కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నాలుగు విడతల జన్మభూమి గ్రామసభల్లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 4,80,800 అర్జీలు అందగా, వాటిలో 99 శాతం పరిష్కరించినట్లు ప్రభుత్వానికి అధికారులు నివేదించారు. అయితే క్షేత్ర స్థాయిలో ఇది సత్యదూరమనేది అధికారులకూ తెలుసు.



పింఛన్‌ను మంజూరు చేయాలని రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామంలో నాల్గో విడత జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు మొక్కుతున్న వృద్ధురాలు (ఫైల్)

- నేటి నుంచి జిల్లాలో ఐదో విడత జన్మభూమి
- ప్రజాసమస్యల పరిష్కారం అంకెల్లో
- క్షేత్రస్థాయిలో సమస్యలు యథాతథం
- నిలదీస్తారనే భయంతో డ్రామాలు
- ముందుగానే రుణమాఫీ అర్జీలు స్వీకరణ

డ్రామాకు తెరతీసిన ప్రభుత్వం

గత జన్మభూమి కార్యక్రమాల్లో పరిష్కారం కాని సమస్యలపై మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న ఐదో విడత జన్మభూమిలో నిలదీస్తారనే భయం అధికారులను వెన్నాడుతోంది. దీనికి తోడు సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కూడా కొత్త డ్రామాకు తెర తీసింది. జన్మభూమి ప్రారంభమయ్యే లోగా వందశాతం పరిష్కరించాలని అధికారులకు రెండు రోజుల క్రితం కలెక్టర్ జి.వీరపాండియన్ ఆదేశాలివ్వడమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. అంతే కాక రుణమాఫీ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు గత జన్మభూమిలోనూ అంతకు ముందు జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లోనూ... ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే మీ కోసం–ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వేల సంఖ్యలో వస్తున్నాయి. ఇంత కాలంగా వాటి పరిష్కారంపై అధికారులు, ప్రభుత్వం దృష్టి సారించలేదు. ఉన్నఫళంగా రెండు రోజుల క్రితం రుణమాఫీ సమస్యపై దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టారు. రుణమాఫీ సమస్యపై జన్మభూమిలో రైతులు ఎక్కడ నిలదీస్తారోననే భయంతోనే ప్రభుత్వం ఈ చర్యకు పూనుకున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పథకాల మంజూరులోనూ మొక్కుబడే

రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు ఇలా ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరు కూడా మొక్కుబడి తంతుగా సాగుతోంది. రేషన్ కార్డుల కోసం 48 వేల మంది అర్జీ చేసుకుంటే అర్హత ఉన్నట్లు గుర్తించి 36,839 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. అయితే ప్రభుత్వం కేవలం 9,816 కార్డులు మంజూరు చేసి, మిగిలిన దరఖాస్తులపై వివిధ కారణాలతో అనర్హత వేటు వేసింది. ఇక పింఛన్ల కోసం దాదాపు 50 వేల మంది పేదలు దరఖాస్తు చేసుకుంటే 28 వేలతో సరిపెట్టింది. ఇళ్ల స్థల పట్టాల కోసం జిల్లావ్యాప్తంగా వేలల్లో పేదలు దరఖాస్తు చేసుకుంటే కేవలం 6,698 మంజూరు చేసి చేతులు దులుపుకుంది. దీన్ని బట్టి చూస్తే పేదల సంక్షేమంపై ప్రభుత్వానికి ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోంది.

ప్రచార ఆర్భాటానికే ప్రాధాన్యం

జన్మభూమి కార్యక్రమం ప్రజాసమస్యల పరిష్కారానికి కంటే ప్రభుత్వ ప్రచార ఆర్భాటానికే పరిమితమవుతోంది. ఇందుకు జన్మభూమి షెడ్యూల్ అద్దం పడుతోంది.ప్రజలు సమస్యను సభ దృష్టికి తీసుకొచ్చినప్పుడు, అది ఎంతకాలంగా పెండింగ్‌లో ఉంది, ఎందుకు పరిష్కారం కాలేదు, అందుకు బాధ్యులెవరు అనేది గుర్తించి చర్యలు తీసుకుంటే ప్రజలకు ఎంతో కొంత మేలు జరుగుతుంది. అలా కాకుండా ప్రభుత్వ పథకాలపైన గ్రామ సభల్లో ప్రచారం చేయడం, నిర్ధేశించిన అంశాలపై ప్రతి రోజూ చర్చ చేయడం వల్ల ఎంత మందికి లబ్ధి చేకూరుతుందనే విషయాన్ని ప్రభుత్వం కనీసం ఆలోచించలేదు.

గత నాలుగు విడతల జన్మభూమి గ్రామ సభల్లో ప్రధాన శాఖలకు వచ్చిన అర్జీలు

శాఖ	మొదటి	రెండో	మూడో	నాల్గో
పంచాయతీరాజ్	15,532	1,530	5,700	2,490
రెవెన్యూ	96,585	3,067	21,159	19,398
మునిసిపల్	6,934	1,754	3,461	6,129
గృహ నిర్మాణ	52,750	4,402	51,284	39,857
పౌర సరఫరాలు	16,763	3,463	29,842	20,975
పట్టణ పేదరిక నిర్మూలన	13,877	2,547	14,641	24,347

అధికారంలోకి వస్తేనే పింఛన్ తొలగించారు



ఈ ఫొటోలో కనిపిస్తున్న వృద్ధుడి పేరు గంగన్న. కంబదూరు గ్రామానికి చెందిన ఇతనికి 65 సంవత్సరాలు. గత ప్రభుత్వాలు వృద్ధాప్య పింఛన్‌ను ఇస్తుండేవి. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతని పింఛన్‌ను రద్దు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ పింఛన్ కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా మంజూరు చేయడం లేదు. జన్మభూమి, మీ కోసం కార్యక్రమాల్లో లెక్కకు మించి అర్జీలు అందజేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. తాను చనిపోయే లోపు పింఛన్‌ను ఇస్తారో లేదోనన్న వేదన ఆ వృద్ధుడిని వేధిస్తోంది.
– బ్రహ్మసముద్రం

బతికుండగా పింఛన్ ఇచ్చేరా?



నాకు 75 సంవత్సరాలు. ఇంకెంత కాలం ఉంటానో తెలీదు. రాజశేఖరరెడ్డి హయాంలో రూ. 200 పింఛన్ వస్తుండేది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని ఇవ్వడం లేదు. పింఛన్ ఇవ్వాలని అధికారులకు అర్జీలు ఇస్తున్నా.. వారు పట్టించుకోవడం లేదు. కడుపు నింపుకునేందుకు భిక్షమెత్తుకుంటున్నా. బతికుండా నాకు పింఛన్ ఇస్తారో లేదో చూడాలి. **– మాల రంగమ్మ, పామిడి**

ఉత్తుత్తి ప్రకటన



కంప చెట్లు పడి ఎండిపోయిన పీఏబీఆర్ కాలువ

రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. గత జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు అందజేసిన అర్జీలు చాలా వరకు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వందలాది మంది పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. హంద్రీనీవా, పీఏబీఆర్ కాలువల ద్వారా నియోజకవర్గంలోని చెరువులను నింపుతామన్న పాలకులు, అధికారుల మాటలు నీటి మూటలయ్యాయి. ముక్తాపురం గ్రామంలోని చెరువుకు ఈ ఏడాది కూడా పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా చుక్క నీరు చేరకపోవడంతో ఆయకట్టు బీళ్లుగా మారింది. ఈ సారి జన్మభూమి గ్రామసభల్లో అధికారులను నిలదీసేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.

మూడేళ్లుగా అర్జీలు ఇస్తున్నా..



నా భర్త చనిపోయి మూడేళ్లకు పైగా అవుతోంది. కూలీ పని చేసి బతుకుతున్నాను. వితంతువు పింఛన్‌కు మూడేళ్లుగా దరఖాస్తులు అందజేస్తూ ఉన్నా.. పింఛన్ మంజూరు చేయడం లేదు. అధికారులను ప్రాధేయపడినా సరేనంటూ మభ్యపెడుతున్నారు. ఈ జన్మభూమి కార్యక్రమంలోనైనా నాలాంటి వారికి న్యాయం చేయాలి. **– రుద్రమ్మ, వితంతువు, కణేకల్లు**

పట్టించుకోవడం లేదు



పుట్లూరు మండలం జంగంరెడ్డిపేటలోని ఇంటి గోడలకు విద్యుత్ సరఫరా అవుతోందని చాలా సార్లు ఫిర్యాదు చేశాం. సమస్య పరిష్కారిస్తామని అన్నారు. నేటికీ తీర్చలేదు. అసలు మా గ్రామం వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు.
– చిన్నకాటమయ్య, జంగంరెడ్డిపేట, శింగనమల మం॥

జిల్లా కలెక్టర్ చెప్పినా..



ప్రభుత్వం రూ.30లు పింఛన్ ఇస్తున్నప్పటి నుంచి నాకు పింఛన్ అందుతుండేది. నాలుగేళ్ల క్రితం తొలగించారు.అప్పటి నుంచి జన్మభూమి గ్రామసభల్లోనూ, మీ కోసం కార్యక్రమంలోనూ లెక్కలేనన్ని సార్లు అర్జీలు ఇచ్చాను. చివరకు విసిగి కలెక్టర్ వద్ద మొర పెట్టుకున్నా. ఆయన ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లాలని సిఫారసు చేశారు. దీనిపై కూడా అధికారులు నాకు న్యాయం చేయలేదు.
– వెంకట్రాముడు, అప్రాచెరువు, బత్తలపల్లి మం॥

వితంతు పెన్షన్ కోసం తిరుగుతున్నా..



నాకు 60 ఏళ్లు. నాలుగేళ్ల క్రితం నా భర్త రంగప్ప చనిపోయాడు. అప్పటి నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నాను. లెక్కకు మించి అర్జీలు ఇచ్చాను. ఇప్పటికీ మంజూరు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెలకు రూ. 200 చొప్పున నా భర్తకు పింఛన్ వచ్చేది.
– సన్నక్క, ఫళారం, గుడిబండ మం॥

చిన్న వయసులోనే భర్తను కోల్పోయి..



పెళ్లైన ఏడాదికి నా భర్త రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఆదుకోవాల్సిన తల్లిదండ్రులు కూడా లేరు. నా బిడ్డతో కలిసి అక్క పంచన చేరి కూలీ పనులతో జీవనం సాగిస్తున్నా. ఎనిమిదేళ్లుగా వింతతు పెన్షన్ కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా. మంజూరు చేయలేదు. ఈ సారైనా వింతతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుకుంటున్నా.
– ఎం.సునీత, రాగులపాడు, వజ్రకరూరు మం॥

ఎన్నిసార్లు అర్జీలిచ్చినా ప్రయోజనం లేదు



లేపాక్షి రెవెన్యూ పరిధిలో మా తండ్రి పేరిట ఉన్న భూమిలో మేము ఆరుగురం అన్నదమ్ములం సాగు చేసుకునే వాళ్లం. దీనిపై సర్వ హక్కులు నాకే రాసిస్తూ మా అన్నదమ్ములు ఔదార్యం చాటుకున్నారు. అన్ని అధారాలతో పట్టాదారు పాసుపుస్తకం కోసం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించిన ప్రతిసారీ అర్జీలిస్తూ వచ్చాను. నేటికీ మంజూరు కాలేదు. **– అశ్వత్థప్ప, లేపాక్షి**

పింఛన్ కోసమే తిరిగి నా భర్త చనిపోయాడు....



వయసు మీద పడుతున్నా.. నా భర్తతో కలిసి కూలి పనులతో చిన్న కొడుకుని చదివించుకుంటూ వచ్చాం. కుటుంబపోషణకు ఆసరాగా ఉంటుందని పింఛన్ కోసం కనిపించిన ప్రతి టీడీపీ నాయకుడి, అధికారి చుట్టూ నా భర్త తిరిగి వేసారి పోయారు. చివరకు ఆ దిగులుతోనే ఆయన రెండేళ్ల క్రితం చనిపోయాడు. అప్పటి నుంచి నేనూ తిరుగుతున్నా.. పింఛన్ ఇవ్వడం లేదు. – పల్లి చెంచులక్ష్మి, నెలగొండ, గుంతకల్లు మం॥

న్యూ ఇయర్ వేడుకల్లో అపశ్రుతి

నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. శుభాకాంక్షలు తెలిపేందుకు వెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడిని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబళించింది. న్యూ ఇయర్‌తో సందడిగా ఉండాల్సిన ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి.


ప్రమాదస్థలిలోనే మృతిచెందిన నారాయణాచారి, (ఇన్‌సెట్‌లో ఫైల్)


నివాళులర్పిస్తున్న శ్రీధర్‌రెడ్డి తదితరులు

- రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ నేత దుర్మరణం
- శుభాకాంక్షలు తెలిపేందుకు వెళుతుండగా ఘటన

కొత్తచెరువు(బుక్కపట్నం): కొత్తచెరువుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, రిటైర్డు హెచ్‌ఎం నారాయణాచారి (66) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. సోమవారం ఉదయం నూతన సంవత్సరం సందర్భంగా నారాయణాచారి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి నల్లసింగయ్యగారిపల్లిలో పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని కలిసేందుకు కొత్తచెరువు నుంచి ద్విచక్రవాహనంలో బయలుదేరాడు. గ్రామం దాటి సంగమేశ్వర ఆలయం దాటి మైనార్టీల సమాధుల వద్దకు రాగానే బుక్కపట్నం నుంచి బైక్‌పై వస్తున్న నాగిరెడ్డిపల్లికి చెందిన సూర్యనారాయణ వేగంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో నారాయణాచారి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనాలు రెండూ నుజ్జునుజ్జయ్యాయి. గాయాలపాలైన సూర్యనారాయణ అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ రాజేష్ తెలిపారు.

దుద్దుకుంట సంతాపం

నారాయణాచారి మరణ వార్త తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కొత్తచెరువుకు చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఒక మంచి నాయకున్ని కోల్పోయామని దుద్దుకుంట విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఎస్‌హెచ్ బాషా, మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి,సిద్దరాంపురం వెంకటనారాయణరెడ్డి,రాము,శివ,ఎల్లప్ప,వడ్డె భాస్కర్,ఉప సర్పంచ్ వెంకట్రాముడు,సాలమ్మగారి శివ తదితరులు పాల్గొన్నారు.

బేల్దారి బలవన్మరణం


మృతుడు వడ్డే రాము

కూడేరు: అప్పుల బాధ భరించలేక బేల్దారి బలవన్మరణానికి పాల్పడిన ఘటన కూడేరు మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. ఉదిరిపికొండకు చెందిన వడ్డే రాము (27), భార్య తులసమ్మతో కలిసి హైదరాబాద్‌లో బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రెండు నెలల కిందటే స్వగ్రామానికి తిరిగి వచ్చేశారు. సోమవారం భార్య పనిమీద బయటకు వెళ్లడంతో ఒంటరిగా ఉన్న రాము ఇంట్లోనే ఉరివేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత ఇంటికి వచ్చిన భార్యకు భర్త ఉరికివేలాడుతూ కనిపించాడు. తన భర్త అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కొనసాగుతున్న చూచిరాత

కదిరి: కదిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న డీఎడ్ పరీక్షల్లో చూచిరాత కొనసాగుతోంది. చూచిరాతలు ప్రోత్సహిస్తున్న తీరు శనివారమే సాక్షి నిఘాలో బయటపడింది. ఇకపై పరీక్షలు కట్టుదిట్టం చేస్తామని నిర్వాహకులు చెప్పినప్పటికీ సోమవారం నాటి పరీక్షల నిర్వహణ తీరులో ఎలాంటి మార్పూ కనిపించలేదు. ఆడిషనల్ షీట్లు ఒకరికొకరు మార్చుకొని చూసి రాసుకోవడం, ప్రశ్నపత్రం ఇవ్వగానే అక్కడే ఉన్న స్టడీ మెటీరియల్ చూసి సమాధానాలు దింపుకొని రాసుకోవడం జరిగిందని కొందరు విద్యార్థులు చెప్పారు. పరీక్షలకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

30 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసు

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 30 మందిని గుర్తించివారిపై కేసు నమోదు చేశారు.

గుర్తు తెలీని మహిళ ఆత్మహత్య

రాప్తాడు: మండలంలోని ముస్లిం మైనార్టీ కాలనీ సమీపాన పండమేరు వంకలో ఉన్న ఆర్టీటీ చెక్ డ్యాంలోకి గుర్తు తెలీని మహిళ సోమవారం మధ్యాహ్నం దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్‌ఐ ధరణిబాబు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికితీయించారు. గట్టుపైనే వదిలిన చెప్పులు, టవల్‌ను స్వాధీనం చేసుకున్నారు. 45 నుంచి 50 సంవత్సరాల్లోపు వయసు కలిగి ఉన్న ఈమె పచ్చరంగు చీర, మెరూన్ రెడ్ జాకెట్ ధరించి ఉందని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించామన్నారు.

వీధి కుక్కల దాడిలో 11 గొర్రెలు మృతి


చనిపోయిన గొర్రెలను పరిశీలిస్తున్న వెటర్నరీ డాక్టర్ నీరజ తదితరులు

పరిగి: వీధికుక్కల దాడిలో 11 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. శాసనకోట గ్రామ ఎస్సీ కాలనీలో గొర్రెల కాపరి తోనేపల్లి నరసింహప్పకు 24 గొర్రెలు ఉన్నాయి. ఆదివారం రాత్రి రోడ్డుపక్కనే ఉన్న గొర్రెల దప్పంలోకి కొన్ని వీధికుక్కలు ప్రవేశించాయి. దొరికిన వాటిని దొరికినట్టు కొరికేయడంతో 11 గొర్రెలు చనిపోయాయి. కుక్కల అరుపులు విని ఇరుగుపొరుగు వారు బయటకు వచ్చి చూసి సమాచారం ఇవ్వగా బాధితుడు నరసింహప్ప కుటుంబ సభ్యులతో చేరుకున్నాడు. చనిపోయిన గొర్రెలను చూసి బోరున విలపించాడు. ప్రభుత్వమే తన కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నాడు. ఊటుకూరు వెటర్నరీ డిస్పెన్సరీ డాక్టర్ నీరజ చనిపోయిన గొర్రెలను పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పశుసంవర్థక శాఖ ద్వారా సాయమందేందుకు ప్రయత్నిస్తామని ఆమె పేర్కొన్నారు.

యువకుడి దారుణహత్య


హత్యకు గురైన నరసింహులు

సోమందేపల్లి: పొలానికి కాపలా కోసం వెళ్లిన యువకుడు గుర్తుతెలీని వ్యక్తుల చేతిలో హత్యకు గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రేణుకానగర్‌కు చెందిన సాకమ్మ కుమారుడు నరసింహులు(26) ఆదివారం అర్ధరాత్రి స్నేహితులతో కలిసి మద్యం తాగి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నాడు. అనంతరం ఎవరిళ్లకు వారు వెళ్లిపోగా.. నరసింహులు మాత్రం వేరుశనగ పంటకు కాపలా ఉండటానికి పొలానికెళ్లాడు. సోమవారం తెల్లవారుజాము సమయంలో హత్యకు గురయ్యాడు. గాఢనిద్రలో ఉన్న సమయంలో బండరాళ్లతో తలపై మోది హతమార్చినట్లు తెలుస్తోంది. ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి డాగ్‌స్క్వాడ్‌తో ఆధారాల కోసం పరిశీలించారు. సోమశేఖర్ అనే వ్యక్తిని అనుమానితుడి కింద అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈదులబలాపురం, రేణుకానగర్‌లకు చెందిన వారే ఈ హత్యకు పాల్పడి ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్య ఘటనపై డీఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆరాతీశారు.

మాజీ సైనికుడి మృతి


కిష్టప్ప పార్థివదేహం

అనంతపురం: నగరంలోని శ్రీనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న మాజీ సైనికుడు సి.కిష్టప్ప (45) మృతి చెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశాడు. సోమవారం సొంతూరు ధర్మవరం రూరల్ ఉప్పునేసినపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయన మద్రాస్ రెజిమెంట్‌లో 20 ఏళ్లు సేవలందించారు. ఈయనకు భార్య పద్మావతి, ఆర్లేశ్ కూతురు ఉన్నారు. కిష్టప్ప మృతికి మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్ డి.షేకన్న, ఉపాధ్యక్షులు అబ్దుల్‌ఖాదర్, మణికుమార్, కోశాధికారి తిమ్మారెడ్డి, ఇ.నాగిరెడ్డి.డి. శ్రీనివాసులు, హుస్సేన్, బాలస్వామి, రంగారెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

ప్రాణం తీసిన ఈత సరదా


మృతిచెందిన అభిరామ్ ఆచారి

ధర్మవరం అర్బన్: ఈత సరదా ఓ బాలుడి ప్రాణం తీసింది. పట్టణంలోని సాయినగర్‌కు చెందిన నరసింహులు, శ్యామల దంపతుల కుమారుడు అభిరామ్ ఆచారి(15) సోమవారం స్నేహితులతో ధర్మవరం చెరువులోకి ఈతకు వెళ్లాడు. లోతు ఎక్కువగా ఉండటంతో అభిరామ్ ఆచారి నీటిలో మునిగిపోయాడు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన చేరుకుని చెరువులోంచి బయటకు తీయించారు. అయితే అప్పటికే అభిరామ్ ఆచారి మృతి చెందాడు. తల్లిదండ్రులు అనంతపురంలో నివసిస్తుండగా.. ధర్మవరంలోని అన్న నాగభూషణం వద్ద అభిరామ్ ఉంటూ మెకానిక్ పని నేర్చుకుంటున్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రమాదవశాత్తు క్రషర్‌లోపడి కార్మికుడి మృతి


మృతి చెందిన శరవణ్‌కుమార్

శింగనమల: కంకర క్రషర్‌లో ప్రమాదవశాత్తు పడి ఓ కార్మికుడు మృతి చెందాడు. శివపురం వద్దనున్న కంకర క్రషర్‌లో మధ్యప్రదేశ్‌కు చెందిన పదిమంది కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరిలో ఒకడైన శరవణ్‌కుమార్ (19) ఆదివారం రాత్రి క్రషర్ మిషన్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి మోటారుపై పడి తీవ్రగాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ సుధాకర్ సోమవారం కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య


మృతిచెందిన శంకరయ్య

రామగిరి: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపిన మేరకు.. కుంటిమద్ది గ్రామానికి చెందిన శంకరయ్య (35) ఆదివారం రాత్రిపురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. బంధువులు గమనించి హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.కుటుంబ కలహాలతోనే శంకరయ్య బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్‌ఐ తెలిపారు.

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

ఉద్యమాల సంవత్సరమిది

- 2018లోనైనా పీఎం, సీఎంలకు బుద్ధి రావాలి
- పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

మడకశిర: ఈ ఏడాది (2018)ని ఉద్యమాల సంవత్సరంగా పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అభివర్ణించారు. సోమవారం ఆయన మడకశిరలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు 2018లోనైనా ఆ దేవుడు మంచి బుద్ధిప్రసాదించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని విచ్ఛిన్నం చేసిందన్నారు. ఇక ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని చంద్రబాబు అమలు చేయలేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని 43 సాగునీటి ప్రాజెక్టులను 2018లోపు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7, 8, 9న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. ఇక సినీనటుడు రజినీకాంత్ కొత్తపార్టీ పెట్టడంపై ఆయన స్పందిస్తూ, ప్రాంతీయ పార్టీల వల్ల లాభం లేదన్నారు. తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పట్ల ప్రజావ్యతిరేకత ఎక్కువ ఉందన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో యువత కాంగ్రెస్‌కు దేశవ్యాప్తంగా మద్దతు ప్రకటిస్తోందన్నారు. సమావేశంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వాస్పత్రిలో ఓపీ సేవలు బంద్

అనంతపురం అగ్రికల్చర్:

స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి (ఐఎంఏ సెక్రెటరీ) డాక్టర్ ఓ.మనోరంజన్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిరసన ఉంటుందన్నారు.

నీతి అయోగ్, 92వ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హెల్త్ ద్వారా రెకమెండ్ చేయబడి, గత డిసెంబర్ 12న కేబినెట్ అనుమతి పొంది 29న లోకసభలో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యులు ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. 12 గంటల పాటు ఓపీ సేవలు బంద్ చేసి, కేవలం అత్యవసర (ఎమర్జెన్సీ) కేసులు మాత్రమే చూడనున్నట్లు తెలిపారు.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు
సేవలు	
సహస్ర దీపాలంకరణ	–ఖాళీ లేవు
వసంతోత్సవం	–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

5 గ్రామాల భూ రిజిస్ట్రేషన్ల నిలిపివేత

పెనుకొండ: పెనుకొండ మండలంలో 5 గ్రామాల భూములను రిజిస్ట్రేషన్ చేయొద్దని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ నుంచి ఆదేశాలు అందాయి. కలెక్టర్ ఆదేశాలతో కియా కార్ల పరిశ్రమకు భూములు కోల్పోయిన రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. మండలంలోని గుట్టూరు, ఎర్రమంచి, మునిమడుగు, గొందిపల్లి, రాంపురం ప్రాంతాల్లోని భూములను రిజిష్టర్ చేయరాదని కలెక్టర్ ఆదేశించారు. రెండు రోజులుగా ఈ ప్రాంతానికి చెందిన రైతులు భూములను రిజిష్టర్ చేసుకోవడానికి రైతులు వస్తున్నా రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారులు వెనక్కి పంపుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రూ.కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగాయి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర ప్రాంతాల వ్యాపార వేత్తలు, పారిశ్రామిక నిపుణులు భూములను అగ్రిమెంటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రైతులు, వ్యాపారుల్లో దిక్కుతెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ గ్రామాల పరిధిలో దాదాపుగా 3 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఆర్డీఓ రామమూర్తిని వివరణ కోరగా ఈ విషయం తన పరిధిలోలేని అంశమన్నారు.

క్రికెట్ జట్టు ఎంపిక



ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కె.రాజగోపాల్‌తో ఎంపికైన క్రీడాకారులు

ఎస్కేయూ:
దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నీ ఈ నెల 3 నుంచి 12 వరకు విశాఖపట్టణంలోని ఆంధ్రావర్సిటీలో నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే ఎస్కేయూ జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.జెస్సీ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కె.రాజగోపాల్, రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజపతిరాయ్ అభినందించారు.

సీఎం హెలీప్యాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

ధర్మవరం అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 11న నియోజకవర్గానికి రానున్నారు. ఈ నేపథ్యంలో హెలీప్యాడ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ వీరపాండియన్, జేసీలు రమామణి, ఖాజామొహిద్దీన్ సోమవారం స్థలాలు పరిశీలించారు. మండలంలోని కుణుతూరు, పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, లక్ష్మీచెన్నకేశవపురం వద్ద ఖాళీ స్థలాలను కలెక్టర్, అధికారులు పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. హెలీప్యాడ్‌ల ఏర్పాటుకు స్థలాలను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, ఆర్డీవో బాలానాయక్, డీఎస్పీ రామవర్మ, డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్, తహసీల్దార్ మహబూబ్‌బాషా, కమిషనర్ గుర్రం రవి తదితర అధికారులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జేసీలు, ఇతర అధికారులు

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి మంగళవారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకు ప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం యధావిధిగా పూజలు కొనసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు సీతారామలక్ష్మణసహిత ఆంజనేయస్వామివార్ల ప్రాకారోత్సవం.
- రాత్రి 9 గంటలకు మహా మంగళహారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం
34.0°/18.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

మన అనంతపురం

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ :9010748990
అనంతపురం రూరల్- సంగప్ప : 9703878799



కొత్త బంగారులోకం 2018

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- రోజంతా శుభాంకాంక్షల సందడి
- కిటకిటలాడిన ఆలయాలు, చర్చిలు

అనంతపురం కల్చరల్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం నగరంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో అన్నదానాలు, వస్త్రదానాలు జరిగాయి. పలు చోట్ల జరిగిన చిన్నారుల సాంస్కృతిక సంబరాలు ఆకట్టుకున్నాయి.

● లలిత కళాపరిషత్తులో నూతన సంవత్సరం సందర్భంగా కళాకారుల సమావేశం జరిగింది. ఎల్కేపి కార్యదర్శి నారాయణస్వామి కళాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

●జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌసుమొద్దీన్, కార్యదర్శి లలిత కేక్ కట్ చేసి గ్రంథాలయ సిబ్బందితో ఆనందాలను పంచకున్నారు.

● అలాగే జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు బళ్లారి వెంకట్రాముడు ఆధ్వర్యంలో, టీడీపీ జిల్లా అధ్యక్షులు బీకే పార్థసారథి, ఇండియన్ ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహబూబ్ బాషా, ఎంఎండీఏ అధ్యక్షులు ఇమామ్ తదితరులు తమ సంస్థ సభ్యులతో కలసి పలువురు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతపురం టౌన్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసుల నివాసాల్లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

● ఐసీడీఎస్ పీడీ వెంకటేశంకు సిబ్బంది సీడీపీఓలు, సూపర్ వైజర్లు అంగన్‌వాడీ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



జేసీ రమామణికిపుష్పగుచ్ఛం అందజేస్తున్న డాక్టర్ అక్బర్ సాహెబ్

● అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నివాసంలో నాయకులు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.

నేతల ఇళ్ల వద్ద సందడి

అనంతపురం: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సోమవారం నగరంలోని వైఎస్సార్‌సీపీ నాయకుల ఇళ్ల వద్ద సందడి సందడి నెలకొంది. పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, అనంతరపురం అర్బన్ నియోజకవర్గ సమన్వయ కర్త నదీం అహ్మద్, రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురాం, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైటీ శివారెడ్డి నివాసాల వద్ద కోలాహాలంగా కనిపించింది. ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని నాయకులకు పుష్పగుచ్ఛాలు, బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు చింతా సోమశేఖర్‌రెడ్డి, కొర్రపాడు హుసేన్‌పీరా, యూపీ నాగిరెడ్డి, పెన్నోబులేసు, మరువపల్లి ఆదినారాయణరెడ్డి, పాలె జయరాం నాయక్, వైఎస్సార్‌టీఎఫ్ ఓబుళపతి, కార్పొరేటరు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నదీం అహ్మద్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అనంతపురం కల్చరల్: న్యూ ఇయర్ వేడుకల పురస్కరించుకుని సోమవారం నగరంలోని ఆలయాలు కిటకిటలాడాయి. రెవెన్యూ కాలనీలోని కోదండరామాలయం, మొదటిరోడ్డులోని శ్రీ కాశీవిశ్వేశ్వర కోదండరామాలయం, రామ్‌నగర్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయం, వేమనా టెలిఫోన్ భవన్ ఎదురుగా ఉన్న సాయి మందిరం, మూడో రోడ్డులోని బాబా మందిరం, హౌసింగ్ బోర్డు, రామనగర్, శ్రీనివాసనగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● అలాగే నగరంలోని పలు చర్చిల్లో నూతన సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక హౌసింగు బోర్డులోని నవజీవన సహవాస మందిరంలో పాస్టర్ ఎజ్రారెడ్డి నేతృత్వంలో నూతన సంవత్సర ప్రార్థనలు పెద్ద ఎత్తున జరిగాయి. స్థానిక ఎస్ఐయూ చర్చిలో, అరవిందనగర్‌లోని సీఎస్ఐ చర్చి, జీసెస్ కంపాషన్ చర్చి, కోర్టు రోడ్డులోని గాస్పెల్ మందిరం తదితర చోట్ల సామూహిక ప్రార్థనలు సందడిగా జరిగాయి.

రాగే పరుశురాంకు శుభాకాంక్షలు

అనంతపురం టౌన్: మాజీ మేయర్ రాగే పరశురాం స్వగృహంలో సోమవారం కురుబ సంఘం నేతలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

●నూతన సంవత్సర వేడుకలను మహాలక్ష్మి శ్రీనివాస్ అభిమానుల మధ్య జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మనోజ్‌కుమార్, మర్తాడు శీనా, మస్తాన్, రమణ, సోమశేఖర్, నందా తదితరులు పాల్గొన్నారు.

● ఆర్డీటీలో ఉద్యోగులు, సిబ్బంది, క్రీడాకారుల మధ్య న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ పాల్గొన్నారు.



మేయర్ నివాసంలో కేక్ కట్ చేస్తున్న మేయర్ స్వరూప చిత్రంలో నగరపాలక కమిషనర్ పీవీవీఎస్.మూర్తి



ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌కు కేక్‌ను తినిపిస్తున్న చిన్నారులు



కలెక్టర్‌కు వీరపాండియన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎక్సైజ్ డీసీ అనసూయదేవి, సిబ్బంది



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చవ్వా రాజశేఖర్‌రెడ్డి



మహాలక్ష్మి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు



ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



మాజీ మేయర్ రాగే పరుశురాంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కురుబ సంఘం నాయకులు



మాజీ ఎంపీ అనంతకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌టీఫ్ రాష్ట్ర నాయకులు

కార్డుల కిరికిరి



- రేషన్‌కార్డుల మంజూరు మొక్కుబడే
- అంకెలగారడీతో సరిపెడుతున్న సర్కార్

అనంతపురం అర్బన్:

జన్మభూమిలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తారని పేదలు ఏడాదిగా ఎదురు చూస్తున్నారు. అయితే వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. కార్డుల మంజూరులో ప్రభుత్వం చాలా 'తెలివి'గా వ్యవహరించింది. ప్రజాసాధికార సర్వేని లింక్ చేస్తూ అర్హతపై వేటు వేసింది. తెల్లరేషన్ కార్డుల కోసం 48 వేల మంది దరఖాస్తు చేసుశారు. ఇందులో అప్‌లోడ్ చేసింది 36,839 అయితే వీటిలో 9,816లను మాత్రమే మొక్కుబడిగా మంజూరు చేసింది. 1,213 దరఖాస్తులపై అనర్హత వేటు వేసింది. ఇప్పటికే పథకంలో ఉన్నారంటూ 25,810 మందికి మొండిచేయి చూపింది.

పల్స్ సర్వే ఎఫెక్ట్

పల్స్ సర్వే (ప్రజాసాధికార సర్వే)లో సమాచారం చెప్పినంత మాత్రాన సంక్షేమ పథకాల మంజూరులో ఎలాంటి కోత ఉండదని ప్రభుత్వం చెబుతూ వచ్చింది. అయితే ఇప్పుడు దీన్నే ఆయుధంగా చేసుకుని పేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దూరం చేసింది. ప్రధానంగా ఆ ప్రభావం రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిపై పడింది. వేలల్లో దరఖాస్తు చేసుకుంటే మొక్కుబడిగా కేవలం 9,816 కార్డులను మంజూరు చేసి చేతులు దులుపుకుంది. వచ్చిన దరఖాస్తులను పల్స్ సర్వే లింక్‌కు అప్‌లోడ్ చేసి 1,231 మంది దరఖాస్తుదారులపై అనర్హత వేటు వేసింది. ఇప్పటికే పథకంలో భాగమయ్యారంటూ 25,810 మందికి కార్డులు ఇవ్వలేదు.

దరఖాస్తు చేసింది	48,000
అప్‌లోడ్ చేసింది	36,839
మంజూరు చేసింది	9,816
అనర్హతగా పేర్కొంది	1,213
పథకంలో ఉన్నట్లు చూపింది	25,810



చిత్తశుద్ధి ఉండి ఉంటే..

నిజంగా పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే కార్డుల మంజూరులో తిరకాసు పెట్టేది కాదని మెజార్టీ ప్రజల అభిప్రాయం. ఒక వేళ దరఖాస్తుదారుడు ఇప్పటికే పథకంలో భాగమై ఉంటే... దానిని పరిశీలించి ఆ వ్యక్తి పేరు తొలగించి... అతని కుటుంబం పేరున వేరే కార్డు ఇచ్చి ఉండేది. అయితే అలా చేయకుండా ఏకంగా కార్డు ఇవ్వకుండా మొండిచేయి చూపింది.

వేరు కుటుంబాల పరిస్థితి ఏమిటి?

2005లో కొత్తగా రేషన్‌కార్డులు పేదలకు మంజూరయ్యాయి. అంటే 17 ఏళ్ల క్రితం కార్డులు తీసుకున్న కుటుంబాలలో సభ్యులు (పిల్లలు) ఇప్పుడు పెళ్లిళ్లు చేసుకుని వేరు కాపురాలు పెట్టారు. దీంతో తమ కుటుంబం పేరిట కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇలాంటి వారే ప్రస్తుతం అధిక సంఖ్యలో ఉన్నారు. అయితే ఇలాంటి వారికి కొత్తగా కార్డులు ఇవ్వలేదు. తిరస్కరిస్తున్నామని నేరుగా చెప్పకుండా పథకంలో భాగమై ఉన్నారని పేర్కొంటూ వారికి కార్డులు మంజూరు చేయలేదు.

రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు

నాకు ఇంత వరకు రేషన్‌కార్డు లేదు. అధికారులకు అర్జీలు ఇచ్చే చేస్తామంటున్నారు. కానీ ఇప్పటికీ మంజూరు చేయలేదు. అదే టీడీపీకి చెందిన వారికి ఇళ్ల వద్దకెళ్లి రేషన్ కార్డులు ఇస్తున్నారు. కనీసం ఇప్పటికైనా నా రేషన్ కార్డు మంజూరు చేస్తారో లేదో!

– ఓబులేసు, కండ్ల గూడూరు, పెద్దవడుగూరు మం॥



ఫ్రీ కాలింగ్‌లో మార్పు

అనంతపురం టౌన్: బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థ ల్యాండ్ వినియోగదారులకు అందిస్తున్న నైట్ ఫ్రీకాలింగ్‌ను సోమవారం నుంచి మార్పు చేసినట్లు సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ విశ్వనాథ్ తెలిపారు. ఇదివరకు రాత్రి 9గంట నుండి ఉదయం 7గంటల వరకు ఉన్న ఫ్రీ కాలింగ్‌ను నేటి నుంచి రాత్రి 10.30గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మార్చినట్లు చెప్పారు. ఈ మార్పును ల్యాండ్ లైన్ వినియోగదారులు గమనించాలని సూచించారు.

అరగంట ముందు ఆన్‌లైన్‌లో ప్రశ్నపత్రం

అనంతపురం ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రాక్టికల్స్, నైతిక ప్రవర్తన -మానవతా విలువలు, పర్యావరణ విద్య పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు ఆన్‌లైన్ ద్వారా వస్తాయని ఆర్ ఐఓ సురేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక కొత్తూరు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం అన్ని యాజమాన్యాల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ఇన్నేళ్లూ బోర్డు ద్వారా ప్రశ్నపత్రాలు వచ్చేవన్నారు. తొలిసారి అన్‌లైన్‌లో పొందుపరచనున్నారని తెలిపారు. పరీక్ష రోజు ప్రారంభానికి అరగంట ముందు చీఫ్ సూపరింటెండెంట్ మొబైల్‌కు లేదా మెయిల్‌కు ప్రశ్నపత్రం వస్తుందన్నారు. డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది తప్పిదాలు చేస్తే విధుల నుంచి తప్పిస్తామని, ప్రైవేట్ సిబ్బంది అయితే వారి కళాశాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థులకు గ్రేడింగ్ విధానం అమలులో ఉంటుందన్నారు.

నేడు బీఎస్‌ఎన్‌ఎల్ మెగా మేళా

అనంతపురం టౌన్: బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉచిత సిమ్ మెగా మేళాను నేటి నుంచి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ విశ్వనాథ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 80 ప్రాంతాల్లో రోడ్డు షోలను ఏర్పాటు చేసి సిమ్‌ల విక్రయాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జన్మభూమి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి


ధర్మవరం వెళ్తూ కారులోనే సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

అనంతపురం అర్బన్: జిల్లాలో మంగళవారం నుంచి ప్రారంభంకానున్న జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి కలెక్టర్ వీరపాండియన్ తెలిపారు. జన్మభూమి నిర్వహణ, ఏర్పాట్లపై సోమవారం అమరావతి నుంచి కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ ధర్మవరం వెళ్తూ కారులో నుంచే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని ఏర్పాట్ల గురించి సీఎంకి వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,003 పంచాయతీల్లో, 373 మునిసిపల్ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఇందుకు 177 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 1376 వైద్య శిబిరాలు, 1376 పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

ఫిబ్రవరి 28 వరకు హౌసింగ్‌లోన్ మేళా

అనంతపురం అగ్రికల్చర్: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు హౌసింగ్‌లోన్ మేళా కార్యక్రమం కొనసాగుతుందని ఆ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎల్.జయసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఆర్‌ఎం లాంఛనంగా ప్రారంభించారు. నూతన గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు, ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్ కొనుగోలుకు రూ.50 లక్షల రుణం వరకు తక్కువ వడ్డీరేటు వర్తిస్తుందన్నారు. రూ.50 లక్షల పైబడి రుణాలపై 8.45 శాతం వడ్డీరేటు ఉంటుందన్నారు. అన్ని రకాల చార్జీలు మినహాయింపు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఆవాజ్‌యోజనా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు రూ.2.67 లక్షల వరకు రాయితీ వర్తింపజేస్తామన్నారు.

పెద్ద మనుషులు.. చిన్న బుద్ధులు

సాక్షి ప్రతినిధి, అనంతపురం: అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి, అనంతపురం కార్పొరేషన్ అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించలేదని మేయర్ స్వరూప విమర్శించారు. దీనిపై జేసీ అనుచరుడు శివనాయుడు అనే వ్యక్తి మేయర్‌కు, ఆమె భర్త వెంకటేశ్, ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి ఫోన్ చేసి దుర్భాషలాడారు. ఈ విషయమై ఫిర్యాదు చేయడంతో శివను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అనుచరులు గత నెల 21న తాడిపత్రి పోలీసు స్టేషన్‌ను ముట్టడించారు. జేసీ పీఏ, రవీంద్రారెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ జిలాన్‌తో పాటు భారీ సంఖ్యలో స్టేషన్‌కు వెళ్లారు. తమ అనుచరున్ని ఎలా అదుపులోకి తీసుకుంటారని, గతంలో తాము ఫిర్యాదు చేసిన వారిని ఎందుకు అదుపులోకి తీసుకోలేదని పోలీసులపై మాటల దాడి చేశారు. వారంతా తీవ్రంగా స్పందిస్తుంటే సీఐ, ఎస్‌ఐతో పాటు పోలీసులు సమాధానం చెప్పలేక మౌనంగా నిల్చుండిపోయారు. పోలీసుల మౌనాన్ని మరింత అలుసుగా తీసుకున్న జిలాన్ దుర్భాషలకు దిగారు. ఎమ్మెల్యే వస్తే పరిస్థితి చేదాటిపోతుంది.. 10నిమిషాలే సమయం ఇస్తున్నామని జేసీ పీఏ రవీంద్రారెడ్డి పోలీసులకు గడువు విధించే పరిస్థితి. సీఐ సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుండగానే.. ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అక్కడికి చేరుకుని సీఐతో పాటు పోలీసు వ్యవస్థపైనా బూతుల వర్షం కురిసింది. ఈ ఘటన మొత్తం వీడియోలో రికార్డు అయింది. జేసీ అనుచుల స్థానంలో మరొకరు ఉంటే పోలీసులు లాఠీచార్జి చేసి, వారిపై కేసులు నమోదు చేసి నానా బీభత్సం సృష్టించేవారు. కానీ జేసీ అనుచరులు కావడంతో నిమ్మకుండిపోవడం గమనార్హం.

పోలీసులకు భరోసా లేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఏంటి?

స్టేషన్‌పైకి వచ్చి ఓ సీఐని దుర్భాషలాడి పదిరోజులు గడుస్తున్నా ఎస్పీ జోక్యం చేసుకుని కేసు నమోదు చేయలేదంటే జిల్లాలో పోలీసులు ఎంత నిస్సహాయులుగా ఉన్నారో ఇట్టే తెలుస్తోంది. సీఐల పరిస్థితే ఇలా ఉంటే తమ పరిస్థితి ఏంటని చాలామంది ఎస్‌ఐలు, కానిస్టేబళ్లు ఒకరికొకరు ఫోన్లు చేసుకుని ఉన్నతాధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పరిస్థితి. డీఎస్పీలు, ఐపీఎస్ అధికారులు సీఐకి అండగా నిలవలేకపోవడం చర్చనీయాంశంగా మారింది.


సీఐకి చేయి చూపి మాట్లాడుతున్న మునిసిపల్ వైస్ చైర్మన్ జిలాన్

భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యం

తాడిపత్రిలో ఏ అధికారి వచ్చినా భయభ్రాంతులకు గురిచేసి తమ దారికి తెచ్చుకోవడం అక్కడి నేతల నైజం. గతంలో ఓ బ్యాంకు అధికారిణిపై కూడా దురుసుగా వ్యవహరించడంతో ఆమె సెలవులో వెళ్లిపోయారు. గుత్తి మైనింగ్ విజిలెన్స్ ఏడీ ప్రతాప్‌రెడ్డి గ్రానైట్ మాఫియాకు అడ్డుగా నిలబడి కొరకరాని కొయ్యగా మారడంతో ఆయన్ను బదిలీ చేయించారు. ఇప్పుడు భాస్కర్‌రెడ్డి అనే సీఐపై దుర్భాషలాడారు. తాడిపత్రిలోని అరాచకాలపై పత్రికల్లో కథనాలు రాస్తే విలేకరులను సైతం బెదిరించడం, భౌతికదాడులకు తెగబడటం పరిపాటిగా మారింది. గతంలో 'సాక్షి' విలేకరి రాజశేఖర్‌ను తాడిపత్రిలో సజీవదహనానికి పాల్పడ్డారు. ఇటీవల ఓ సీనియర్ విలేకరిని పిలిపించి మందలిస్తే ఆయన పత్రికలో మానేశారు. ఇప్పుడు రవికుమార్ అనే మరో విలేకరిపై కొందరు భౌతికదాడికి తెగబడ్డారు. ఇంత అరాచకం జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. నాలుగు నెలలుగా ఇక్కడ డీఎస్పీ పోస్టు ఖాళీగా ఉంది. ఇక్కడికి వచ్చేందుకు అధికారులు విముఖత చూపుతున్నట్లు పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఇలా అధికార వర్గాలను గుప్పిట్లో పెట్టుకుని, తాడిపత్రిలో తమ దారికి రాని వారిని తీవ్ర ఇబ్బందులు పెట్టడం ఇక్కడి నేతలు చేసే రాజకీయం. ఉన్నతాధికారులు కూడా అక్కడి నేతలు సిఫార్సుల మేరకు తమ సిబ్బందిని నడిపించడం మినహా స్వతంత్రంగా ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితి. తాజాగా పోలీసులపైనే దుర్భాషలాడినా ఎలాంటి చర్యలు లేవంటే.. జిల్లాలో శాంతిభద్రతలు ఎంతలా దిగజారిపోతున్నాయో అర్థమవుతోంది. ఉన్నతాధికారులు ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో చూస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది.

బాబా సందేశం



న్యూ ఇయర్ సందర్భంగా ప్రత్యేక అలంకరణలో బాబామహాసమాధి

క్రీస్తు మార్గం



గుత్తి చర్చి ప్రార్థనల్లో వాక్యోపదేశం చేస్తున్న అద్భుత కుమార్



వైఎస్సార్‌సీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

పెనుకొండ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు శంకరనారాయణ, ఆయన సోదరుడు మాలగుండ్ల రవి, మల్లికార్జునలు తయారు చేయించిన వైఎస్సార్ సీపీ క్యాలెండర్లను సోమవారం పెనుకొండలోని తన స్వగృహంలో ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శంకరనారాయణ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నవ శోభ

నూతన సంవత్సరం తొలిరోజు సోమవారం జిల్లాలో 'నవ' శోభ సంతరించుకుంది. ప్రజాప్రతినిధులు ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద సందడి కనిపించింది. వివిధ పార్టీల నేతలకు అనుచరులు, అధికారులకు సిబ్బంది పూలమాలలు వేసి న్యూఇయర్ విషెస్ చెప్పారు. కేక్‌లు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఇక జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లోనూ జనం భారీగా పాల్గొన్నారు.



కలెక్టర్ వీరపాండియన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ రమామణి, రెవెన్యూ ఉద్యోగులు



కేక్‌కట్ చేసి అనంతపురం డీఎస్పీ వెంకట్రావ్‌కు తినిపిస్తున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

అంకిత భావంతో విధులు నిర్వర్తిద్దాం

సిబ్బందికి ఎస్పీ పిలుపు

అనంతపురం: నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ప్రశాంతంగా జీవించేలా అంకిత భావంతో విధులు నిర్వహిద్దామని ఎస్పీ జీవీజీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం పోలీసుశాఖకు చెందిన వివిధ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా తన క్యాంపు కార్యాలయంలో ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీలు మల్లికార్జున, రామచంద్ర, ఇన్‌స్పెక్టర్లు రాఘవన్, శంకర్‌నాయక్‌లతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఏఆర్ విభాగం అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీ చిన్నికృష్ణ, ఆర్‌ఐలు వెంకటేశ్వర్లు, సోమశేఖర్ నాయక్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తర్వాత జిల్లా పోలీస్ కార్యాలయంలో అనదపు ఎస్పీ కె. మాల్యాద్రి, కార్యాలయం పరిపాలనాధికారి సూర్యనారాయణతో కలిసి కేక్ కట్ చేశారు. జిల్లా పోలీస్ అధికారుల సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు త్రిలోక్‌నాథ్, కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి సూర్యకుమార్, రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు వెంకటకృష్ణ, ఈసీ సభ్యులు మసూద్‌వలి, హరినాథ్‌తో కలిసి ఎస్పీ కేక్ కట్ చేశారు. నీతి, నిజాయతీ, పారదర్శకత, అంకితభావంతో పని చేయాలని ఎస్పీ సూచించారు.

ఎస్పీకి శుభాకాంక్షల వెల్లువ

కొత్త ఏడాదిని పురస్కరించుకుని ఎస్పీ అశోక్‌కుమార్‌ను సోమవారం జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా సంయుక్త కలెక్టర్ రమామణి, డీటీసీ సుందర్ వద్ది, ఆర్డీఓ మలోల, పోలీసు అధికారులు ఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు.



మాజీ ఎంపీ అనంత, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డికి పూలమాల వేసి శుభాకాంక్షలు చెబుతున్న వైఎస్సార్ సీపీ నేతలు



ఉరవకొండలో ఎమ్మెల్యే విశ్వకు శుభాకాంక్షలు చెబుతున్న మహిళలు



అనంతపురంలోని సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు



ఆర్డీటీలో కేక్‌కట్ చేస్తున్న అన్నే ఫెర్రర్, చిత్రంలో మాంఛో దంపతులు



జెడ్పీ చైర్మన్ నాగరాజుకు శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు



మంత్రి సునీతకు శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు, అభిమానులు



మంత్రి కాలవకు శుభాకాంక్షలు చెబుతున్న సమాచారశాఖ సిబ్బంది



కడదాకా నీవెంటే..




ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాలెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్దారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డ ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసేటోళ్లి ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకొడగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్ర
ఎమ్మెల్యేలు నారాయణస్వామి



అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
్లో గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
ంతులు నింపాలనే లక్ష్యం
ం.



ులు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
ు, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

మొవ్వకుళ్లుతో ముప్పే

- వేరుశనగకు కాండంకుళ్లు, మొవ్వకుళ్లు
- సమగ్ర సస్యరక్షణ చర్యలతోనే నివారణ
- కళ్యాణదుర్గం కేవీకే కో ఆర్డినేటర్ జాన్‌సుధీర్





కాండంకుళ్లు, మొవ్వకుళ్లు లక్షణాలు ఇలా

వేరుశనగ పంట

అనంతపురం అగ్రికల్చర్: రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 15 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వేరుశనగ పంట సాగైంది. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న పంటకు తెగుళ్ల వ్యాప్తించే అవకాశం ఉందని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.జాన్‌సుధీర్ తెలిపారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదకరమైన కాండంకుళ్లు, మొవ్వకుళ్లు లాంటి వైరస్ తెగుళ్ల వ్యాపించి తీవ్ర నష్టం కలగజేసే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల తెగుళ్ల లక్షణాలు తెలుసుని వెంటనే నివారణ చర్యలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

కాండంకుళ్లు తెగులు

ఈ తెగులు తామరపురుగులు, వైరస్ కణాలు కలిగిన కలుపు మొక్కలైన మురిపిండాకు, తుత్తుర బెండ, ఉత్తరేణి, జిల్లేడు, కుక్కవామింట, వెర్రిమిరప, చెంచలి కూర, తుమ్మి, వయ్యారిభామ, గడ్డిచామంతి ద్వారా పంటకు వ్యాప్తి చెందుతాయి. కలుపు మొక్కల పుప్పొడి రేణువులు గాలి లేదా తామర పురుగుల ద్వారా వేరుశనగకు ఆశిస్తాయి. తెగులు ఆశించిన వేరుశనగ మొక్క లేత ఆకులపై తర్వాత ఆకు ఈనెలపై నల్లని మచ్చలు ఏర్పడుతాయి. మచ్చలు క్రమేణా తొడిమెలు, కాండం వరకు విస్తరిస్తాయి. కాండాన్ని ఆశించిన మచ్చలు పైకిపాకి మొవ్వను ఆశించి చంపేస్తాయి. నెలలోపు వయస్సున్న వేరుశనగ మొవ్వలకు ఆశిస్తే చనిపోతాయి. మరికొన్ని మొక్కలు గిడసబారి, వచ్చిన కాయలు కూడా నల్లగా తయారవుతాయి.

నివారణ ఇలా..

పొలం చుట్టూ ఉన్న కలుపు మొక్కలను పూతకు రాకముందే ఏరివేసి నాశనం చేసుకోవాలి. పొలం చుట్టూ ఏపుగా పెరిగే సజ్జ, జొన్న, మొక్కజొన్న 8 సాళ్ల రక్షణ పంటలుగా వేసుకోవాలి. దీని వల్ల కలుపు మొక్కల నుంచి వచ్చే పుప్పొడి రేణువులు, తామర పురుగులను రక్షణ పంటలు నిలువరిస్తాయి. విత్తే సమయంలో కిలో విత్తనానికి 2 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తనశుద్ధి చేసుకుంటే 30 రోజుల వరకు ఇలాంటి వైరస్ తెగులు వ్యాప్తి చెందదు. తద్వారా కాండంకుళ్లు తెగులు సోకే అవకాశం తక్కువగా ఉంటుంది.

మొవ్వకుళ్లు తెగులు

త్రిప్స్ అనే రసంపీల్చు పురుగుల ద్వారా ఈ తెగులు వ్యాపిస్తుంది. ఇది పంట వేసిన నెల రోజుల్లోగా ఆశిస్తే దిగుబడి బాగా తగ్గిపోతుంది. ఈ తెగులు ఆశిస్తే ఆకుల మీద పసుపు పచ్చని పాలిపోయిన వలయాలు (రింగ్‌స్పాట్) ఏర్పడతాయి. మొవ్వ పాలిపోయి నల్లగా మారుతుంది. ఆకులు చిన్నవిగా మెలితిరగడం, వివిధ రంగుల మచ్చలు కలిసి పాలిపోతుంది. కణుపుల మధ్య దూరం తగ్గి, గిడసబారిపోతుంది.

నివారణ ఇలా...

మొవ్వకుళ్లు తెగులు నివారణకు సకాలంలో కలుపు మొక్కలు నాశనం చేసుకోవాలి. విత్తనశుద్ధి పాటించి మొక్కల సాంద్రత సరిగా ఉండేలా చేసుకోవాలి. అంతర పంటలుగా సజ్జ లేదా జొన్న వేసుకుంటే ఫలితం ఉంటుంది. అలాగే రక్షణ పంటలుగా కూడా 8 సాళ్లు సజ్జ, జొన్న వేసుకుంటే మేలు. తామర పురుగుల ద్వారా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున తొలిదశలో 0.4 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

పట్టుపరిశ్రమశాఖ జేడీగా సుబ్బరామయ్య



సుబ్బరామయ్య

అనంతపురం అగ్రికల్చర్: పట్టుపరిశ్రమశాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీ)గా సుబ్బరామయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జేడీగా ఉన్న సి.అరుణకుమారిని ఇటీవలే ప్రభుత్వం చిత్తూరు జిల్లాకు బదిలీ చేసిన విషయం తెల్సిందే. సోమవారం అరుణకుమారి రిలీవ్ అవుతూ సుబ్బరామయ్యకు బాధ్యతలు అప్పగించారు. సుబ్బరామయ్య ప్రస్తుతం పెనుకొండ డీడీగా పనిచేస్తుండగా ఇన్‌చార్జి జేడీగా నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ చిరంజీవ్ చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. 2018 నూతన సంవత్సరం తొలిరోజు కావడంతో ఆ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై ఇరువురు జేడీలకు శుభాకాంక్షలు తెలిపారు.

'లింగాల'కు శుభాకాంక్షల వెల్లువ



లింగాల శివశంకరరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్న సీఈఓ, డీజీఎం, బీఎంలు, ఇతర అధికారులు

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ లింగాల శివశంకరరెడ్డి స్వగృహంలో సోమవారం 2018 నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీసీబీ సీఈఓ కె.విజయచంద్రారెడ్డి, డీజీఎంలు సుఖదేవబాబు, రామ్‌ప్రసాద్, యూనియన్ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, జానకీరాంరెడ్డి, అనంత పద్మనాభంతో పాటు సొసైటీ అధ్యక్షులు, సీఈఓలు, పాలక వర్గం డైరెక్టర్లు, సహకార బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది పెద్ద సంఖ్యలో లింగాల దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో రైతులు, ఖాతాదారులు మరింత మెరుగైన సేవలు అందించడానికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా చైర్మన్ సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి

అనంతపురం అగ్రికల్చర్: వ్యవసాయశాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆ శాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. సోమవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేడీఏ, డీడీఏ శ్రీనివాసరావు, ఏడీఏ పీపీ జి.విద్యావతి తదితరులు హాజరై క్యాలెండర్‌ను విడుదల చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పశువైద్యశాలల నిర్మాణానికి రూ.6.86 కోట్లు



గ్రామీణ పశువైద్య చికిత్సా కేంద్రం

అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో 17 గ్రామీణ పశు చికిత్సా కేంద్రాల (రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్స్–ఆర్‌ఎల్‌యూ) నిర్మాణానికి రూ.6.86 కోట్లు నిధులు మంజూరు చేస్తూ పశుసంవర్ధకశాఖ ఇన్‌చార్జి స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు సోమవారం ఆ శాఖ వర్గాలు తెలిపాయి. ధర్మవరం, మడకశిర, అనంతపురం ఆర్‌ఎల్‌యూలకు రూ.89.50 లక్షల చొప్పున కేటాయించగా, మధూడి, కల్లుమర్రి, చుక్కలూరు, కూడేరు, పెద్దవడుగూరు ఆర్‌ఎల్‌యూలకు రూ.34 లక్షలు చొప్పున, చలివెందల, కె.బసవనపల్లి, మలుగూరు, కంచిసముద్రం, కల్లూరు, చందకచర్ల, మల్లెలమడుగు, మరూరు, కృష్ణాపురం ఆర్‌ఎల్‌యూలకు రూ.27.50 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలుస్తోంది.

ఘనంగా 'కొత్త' వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఏపీఎంఐపీ పీడీ, ఉద్యానశాఖ డీడీ

అనంతపురం అగ్రికల్చర్: వ్యవసాయశాఖ, అనుబంధశాఖల కార్యాలయాల్లో 2018 నూతన సంవత్సరం సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ బి.సన్యాసిరావు, పట్టుపరిశ్రమశాఖ జేడీలు సి.అరుణకుమారి, సుబ్బరామయ్య, ఏపీఎంఐపీ పీడీ ఎం.వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ డీడీ బీఎస్ సుబ్బరాయుడు, మత్స్యశాఖ డీడీ జి.హీరానాయక్, మార్కెటింగ్‌శాఖ ఏడీ బి.హిమశైల, డెయిరీ డీడీ ఎం.శ్రీనివాసులు, రూరల్ ఏఓ జే.వాసుప్రకాష్ తదితరులు తమ తమ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది నడుమ కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతు లోగిళ్లు సంతోషంగా ఉండాలని జేడీలు, పీడీలు ఆకాంక్షించారు. వ్యవసాయ, పండ్లతోటల, పాడి రైతుల సంఘం ప్రతినిధులు, రైతులు, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, వివిధ కంపెనీల ప్రతినిధులు అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాల్లో డీడీఏ ఎస్.శ్రీనివాసరావు, డీడీఏహెచ్ కె.సుబ్రమణ్యం, ఏడీఏలు ఆర్.విజయశంకరరెడ్డి, జి.చంద్రశేఖర్, ఏడీలు జి.సతీష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన రుణ ఉపశమన పరిష్కార వేదిక



రుణమాఫీ సమస్యలపై అర్జీలు ఇస్తున్న రైతులు

అనంతపురం అగ్రికల్చర్: రుణమాఫీ సమస్యల పరిష్కారం కోసం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మూడురోజుల రుణ ఉపశమన పరిష్కార వేదిక సోమవారం సాయంత్రం ముగిసింది. మూడో రోజు సోమవారం కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు వచ్చి తమ సమస్యలపై రైతుసాధికారత సంస్థ అధికారులకు అర్జీలు సమర్పించారు. వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి, ఇన్‌పుట్ సెల్ ఏడీఏ ఆర్.శ్రీనివాసులు, కదిరి ఇన్‌చార్జి ఏడీఏ సురేష్ ఆధ్వర్యంలో ఏఓలు, ఎంపీఈఓలు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో అర్జీల స్వీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగింది. జనవరి ఒకటో తేదీ కావడం, దూర ప్రాంతం కావడంతో మొదటి రెండు రోజులతో పోల్చితే రద్దీ తగ్గింది. రైతులనుంచి అందిన అర్జీలను 13 విభాగాలుగా విభజించి వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా మిగిలిపోయిన రైతుల నుంచి అర్జీలు స్వీకరించేందుకు అవసరమైతే సంక్రాంతి పండుగ తర్వాత రెండు రోజులు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడానికి చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆ శాఖ వర్గాలు తెలిపాయి.

10,902 రుణమాఫీ అర్జీలు

నాలుగు రోజులుగా రాప్తాడు, అనంతపురం మార్కెట్‌యార్డుల్లో నిర్వహించిన రుణ ఉపశమన పరిష్కార వేదికలో రైతుల నుంచి 10,902 అర్జీలు వచ్చినట్లు వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి తెలిపారు. రాప్తాడులో 1,806, మార్కెట్‌యార్డులో తొలిరోజు 5,027, రెండో రోజు ఆదివారం 2,129, మూడో రోజు సోమవారం 1,940 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దాం

- ఉద్యోగులకు కలెక్టర్ జి.వీరపాండియన్ సూచన



రెవెన్యూ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, పక్కన సంఘం జిల్లా అధ్యక్షుడు శీలా జయరామప్ప

అనంతపురం అర్బన్ : అందరం కలసికట్టుగా పనిచేసి నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ జి.వీరపాండియన్ సూచించారు. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టర్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి బాటలో నడిపి అగ్రస్థానంలో నిలుపుదామన్నారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం 2018 డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శీలాజయరామప్ప, రెవెన్యూ ఉద్యోగుల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, సంఘం నాయకులు, డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న క్వాలిస్ వాహనం



బోల్తా పడిన క్వాలిస్ వాహనం



ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రమాదంలో గాయపడిన వారు

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి సమీపంలోని విమానాశ్రయం వద్ద జరిగిన ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పుట్టపర్తి అర్బన్ సీఐ ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు..కదిరి నుంచి పుట్టపర్తిలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి నలుగురు ప్రయాణికులతో క్వాలిస్ (ఏపీ 27 ఏఎస్ 8170) వాహనం వెళుతోంది. విమానాశ్రయం వద్దకు రాగానే అదుపుతప్పి వేగంగా చెట్టుకు ఢీకొనగా వాహనం ముందుభాగం నుజ్జునుజ్జయ్యింది. డ్రైవర్ కదిరికి చెందిన జహీరుద్దీన్ (జగ్గు)తో పాటు ప్రయాణికులు ఫజుల్ రెహ్మాన్, శంషాద్, అస్లాంబాషా, ఇస్మాన్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను కానిస్టేబుల్ వేణు వెంటనే సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు వారిని అనంతపురం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు పుట్టపర్తి అర్బన్ సీఐ ఆంజనేయులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

SITES / PLOTS FOR SALE

- సైట్స్/ప్లాట్స్ **KIA** మోటార్స్ దగ్గరలో BEL ఎదురుగా నేషనల్ హైవే ప్రక్కన DTCP అప్రూవ్డ్, బ్యాంకు లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. రిజిస్ట్రేషన్‌కు సిద్ధంగా ఉన్నవి. సంప్ర॥ 7676100009, www.royalprovince.com [A-3883]

ప్రగతి రియల్ ఎస్టేట్

- **ATP** టౌన్‌కి 6 కి.మీ. లోపు అన్ని రకాల ఇండ్లు, స్థలాలు అపార్ట్‌మెంట్స్ అర్జెంట్‌గా అమ్మబడును / కొనబడును. మీ బడ్జెట్‌లో స్థలం చూపించి క్వాలిటీతో ఇల్లు / కాంప్లెక్స్‌లు నిర్మించి ఇవ్వబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కల్పించబడును. 9491429708. [A-827]

బాడుగకు ఇవ్వబడును

- **ATP,** కోవూరు నగర్, విద్యారణ్య స్కూల ప్రక్కన, తూర్పు ముఖము, మొదటి అంతస్తు, డబుల్ బెడ్ రూం (అటాచ్డ్ బాత్), పార్కింగ్ వసతి కలిగిన ఇల్లు, ఆఫీస్ / ఫ్యామిలీలకు ఇవ్వబడును. సంప్ర: 9573487517, 9849688706. [A-3875]

HOUSE FOR SALE

- అపార్ట్‌మెంట్ ధరలకే ఇండిపెండెంట్ ఇండ్లు, తారు రోడ్లు, ఇరువైపులా చెట్లు, వీధిలైట్లు, డ్రైనేజి, నీటివసతితో కూడిన సదుపాయాలతో 100% వాస్తు, మోడ్రన్ ఎలివేషన్స్‌తో 50 ఇండ్ల గృహసముదాయము. ATP-కళ్యాణదుర్గం రోడ్‌లో కలదు. సంప్ర॥ 9063552577, 8978672705. [A-3880]

బాడుగకు కావలెను

- అనంతపురం నగరంలో Skill Development Training Centre కొరకు 100 మంది విద్యార్థులు ఉండుటకు School (or) College Building బాడుగకు కావలెను. Contact : 9550970818, 8919704962 [A-3895]

Education

ACE SPOKEN ENGLISH

- మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-276]

EDUCATION

- 2 సం॥రాల B.Ed సీటు కేవలం రూ॥ 25,000 మాత్రమే D.Ed సీటు (TTC) కేవలం 35,000 మాత్రమే. సంప్ర: సెల్ : 9000071144, 9908804343, 9059143 961 [C-0885375]



Services

GOLD FINANCE

- **Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

- బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం॥ 7060175010, 7060156940 [C-885023]

- **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును.** సంప్రదించండి. ✆ 93460 30358 [B-6124]

BUSINESS OFFER



- శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

AYURVEDIC



- సిగరెట్టు, మందు త్రాగడం మానిపించటానికి, ఆయుర్వేద మందులు లభించును. సంప్ర॥ అమూల్య కేరళ ఆయుర్వేదం, అరవిందనగర్, అనంతపురం. సెల్ : 9440785957. [A-3870]

BEAUTY CARE

- సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్ బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్ ఫిట్ ఆయిల్స్(450/-), ఆర్థిక స్తోమత కల్గిన ఏరియా డీలర్: 9866966117. [T-0890598]

Wanted

WANTED

- బ్యూటిషియన్ మరియు మెడికల్ స్టోర్‌లో పని చేయుటకు మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర॥ అమూల్య కేరళ ఆయుర్వేదం, అరవిందనగర్, అనంతపురం. సెల్ : 9440785957. [A-3871]

- **అనంతపురం నందు పని చేయుటకు** సెక్యూరిటి సూపర్‌వైజర్ కావలెను. ఎత్తు: 5.6', Q: 10th P/F. వయస్సు : 40-45, నగర వాసులకు మాత్రమే. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-821]

- **మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా** ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

- **కర్నూలులో సోలార్ కంపెనీ నందు పని చేయుటకు** సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 15 వేలు + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ: 4,5-01-18, సంప్ర: opp: విద్యుత్ భవన్, కర్నూలు. 70327 82366. [L-700551]

- **జిల్లాలోని** Ltd **కంపెనీలకు సూ॥వైజర్స్,** హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+భోజనం ఫ్రీ Ph: 96406 56625, 96407 05668 [G-549]

- (డియస్ఎ) ప్రైవేట్ బ్యాంకింగ్‌లలో పనిచేయటానికి యువతి/ యువకులు కావలెను. విద్యార్హత: ఏదైనా డిగ్రీ జీతం రూ.12,500 నుండి 20,000 వరకు. సంప్రదించండి: 8951603277. [QA-19347]

- **Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు** వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

- **సిద్దప్ప జ్యువెలరి, పాతవూరు షాపు నందు** పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం: 6 వేలు. వర్క్ టైమ్ : 10 am - 2 pm & 3-30 - 8-30 pm. ATP. Cont : 9440011394, 7569281888 [A-826]

- **సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** PMR ఏజెన్సీస్, జాన్‌డియర్ ట్రాక్టర్ షోరూమ్ నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఏరియాలు : కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ. అర్హత: ఇంటర్ / డిగ్రీ & మెకానిక్‌లు కూడా కావలెను. సంప్రదించండి : సెల్ : 9866790869, 9440870464. [A-273]

- **తాడిపత్రి,** గుత్తి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, యాడికి చుట్టుప్రక్కల అన్ని గ్రామాల వారీగా రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. కమీషన్ + ఇన్సెంటీవ్స్ + భోజన సదుపాయం కల్పించబడును. రిటైర్డ్ ఉద్యోగులు, పోస్టల్ / LIC ఏజెంట్స్ & నిరుద్యోగులకు సువర్ణావకాశం. సంప్ర॥ 7013623545, 9347325599. [A-3884]

నిస్వార్థ సేవే గొప్పది

• విశ్రాంత జడ్జి సుబ్రహ్మణ్యకుమార్

అనంతపురం:

ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవ చేయడం చాలా గొప్పదని విశ్రాంత జడ్జి సుబ్రహ్మణ్యకుమార్ అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని తమ నివాసానికి అనాథ పిల్లలను ముఖ్య అతిథులుగా పిలిపించి వారి మధ్య న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి దంపతులు సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నగరంలోని వివిధ ఆశ్రమాల నుంచి సుమారు వందమంది అనాథ పిల్లలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అందరికీ చేతివాచీలు అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత జడ్జి మాట్లాడుతూ.. అనాథ పిల్లలను ముఖ్య అతిథులుగా పిలిపించి ఇలాంటి వేడుకలు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి సతీమణి పుట్టపర్తి విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూతురి పెళ్లికీ అనాథలే అతిథులు

కాగా ప్రభాకర్‌రెడ్డి కూతురి వివాహం గత ఏడాది మే 6న జరిగింది. పెళ్లికి కూడా అనాథ పిల్లలనే ముఖ్య అతిథులుగా పిలవడంతో పాటు వారందరినీ కల్యాణమంటపంలో ముందు వరుసలో ప్రత్యేక చైర్స్‌లో కూర్చోబెట్టారు. అప్పట్లో ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పెళ్లికి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం అతిథులుగా వచ్చిన అనాథ పిల్లలతో ప్రత్యేకంగా మాట్లాడేలా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రభాకర్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని వివిధ జిల్లాల్లో వివాహాలకు అనాథ పిల్లలలను ముఖ్య అతిథులుగా పిలవడం మొదలు పెట్టారు. ఈయన సేవను గుర్తించిన చిత్తూరు జిల్లా మదనపల్లి సాహితీ కళా వేదిక వారు 'న్యాయ సేవ –సమాజ సేవ' అవార్డు ప్రదానం చేశారు.



చిన్నారితో కేక్ కట్ చేయించి తినిపిస్తున్న న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి దంపతులు

ఘనంగా కల్పతరువు మహోత్సవం

అనంతపురం కల్చరల్: శ్రీ రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు కల్పతరు దినోత్సవాన్ని స్థానిక హెచ్చెల్సీ కాలనీలోని సమితి కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు శ్రీధరమూర్తి, జయపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, భవానీ తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన నగర సంకీర్తన

సమరసత సేవా సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక రుద్రంపేటలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మహిళా విభాగం సమావేశం జరిగింది. మహిళా విభాగం డివిజనల్ కన్వీనర్ అమలానంద, అలివేలమ్మ, జోనల్ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర	తెలుగు/హిందీ/ఇంగ్లిష్
అనంతపురం	
నీలిమ	- రాజాది గ్రేట్
ఎస్వీ సినీమాక్స్	- ఎంసీఎ
త్రివేణి	- టైగర్ జిందాహై
తరంగణి	- ఒక్క క్షణం
తేజస్విని	- జవాన్
శాంతి	- హలో
సుధ	- 2 కంట్రీస్
గౌరి	-జుమాన్‌జీ
గంగ	- ఒక్క క్షణం
గాయత్రి	- 2 కంట్రీస్
గౌతమి	-ప్రాజెక్టు జడ్

అరుణకుమారి సేవలు ప్రశంసనీయం



జేడీ అరుణకుమారిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం అగ్రికల్చర్: ఆరు సంవత్సరాలకు పైగా పట్టు పరిశ్రమశాఖ జేడీగా సి.అరుణకుమారి జిల్లాకు, మల్బరీ రైతులకు విశిష్ట సేవలు అందజేశారని ఆ శాఖ అధికారులు, రైతులు కొనియాడారు. చిత్తూరు జిల్లా పట్టు శాఖ జేడీగా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం రిలీవ్ కాగా సాయంత్రం స్థానిక పట్టుశాఖ కార్యాలయ ప్రాంగణంలో ఆమెకు సన్మాన సభ జరిగింది. సిబ్బంది, ఉద్యోగులు కూడా సహకరిస్తూ పట్టు విస్తీర్ణం, లాభాల పరంగా జిల్లాను మొదటిస్థానంలో నిలిపారని ఆమె అన్నారు. ఆరేళ్లకు పైగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ అరుణకుమారి కృతజ్ఞతలు తెలియజేశారు. కిరికెర పట్టు పరిశోధనా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రాజు, ఆ శాఖ జేడీ సుబ్బరామయ్య, ఏడీలు మల్లేశ్వరరావు, నాగరంగయ్య, శశాంకరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రత్నం, రామేశ్వరరెడ్డి, వసంతరాజు, శాస్త్రవేత్తలు డాక్టర్ కేపీ కిరణ్‌కుమార్, డాక్టర్ లక్ష్మి, సూపరింటెండెంట్ మురళీధర్, ఎస్‌ఏ ఫిరోజ్‌బాషా, పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు ధనాపురం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొట్టెల పండుగకు ముస్తాబైన దర్గా

అనంతపురం కల్చరల్: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన నగర శివారులోని నేషనల్ పార్కు సమీపంలోని మహదేవనగర్‌లో కొలువైన ఆస్తనె-యే-ఆషిఖానేఖాదరిచమన్‌లో బుధవారం రొట్టెల పండుగ జరుగునుంది. ఉదయం గంధం ఉత్సవాలు, ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభమవుతాయి. కోర్కెలు నెరవేర్చే రొట్టెలను భక్తులు పెద్ద ఎత్తున దర్గాలో సమర్పిస్తారని దర్గా నిర్వాహకులు షేక్ సయ్యద్ మొహమ్మద్ వలిషా ఖాదిరీ సోమవారం ఓ ప్రకటనలో వివరాలను తెలిపారు.

ఎస్కేయూ అభివృద్ధికి సమష్టి కృషి

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పురోగతికి బోధన, బోధనేతర ఉద్యోగులు, విద్యార్థులు సమష్టి కృషి చేయాలని ఎస్కేయూ వీసీ ఆచార్య కె.రాజగోపాల్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఎస్కేయూలో ఉద్యోగులు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున వీసీకి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో అన్ని ఆకాంక్షలు నెరవేరాలని వీసీ కోరారు. వీసీని కలిసిన వారిలో రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజిపతిరాయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌బాబు దంపతులు, ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, బోధనేతర సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, తిమ్మప్ప, బోధనేతర సంఘం మాజీ అధ్యక్షుడు టి.పురుషోత్తం రెడ్డి, బాలకృష్ణారెడ్డి, టైం స్కేలు ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రశేఖర్ నాయుడు, సంజీవులు, నారాయణ విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్కేయూ నూతన డైరీని వీసీ ఆవిష్కరించారు.



వీసీ దంపతులను సన్మానిస్తున్న బోధనేతర సంఘం నాయకులు

టీటీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

అనంతపురం కల్చరల్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో టెట్, టీటీసీ, డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణనిస్తున్నట్లు నిర్వాహకులు విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మతతత్వ దాడులు అమానుషం

అనంతపురం కల్చరల్: సామాజిక, సాహిత్య ఉద్యమకారిణి ఆచార్య సూరేపల్లి సుజాతపై గత కొద్ది రోజులుగా సాగుతున్న దాడులు అమానుషమని సామాజిక, సాహితీ విశ్లేషకులు డాక్టర్ జెన్నె ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటనలో రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారంటూ మత తత్వశక్తుల చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలి

అనంతపురం రూరల్: ప్రభుత్వం ఇంతవరకు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను ప్రభుత్వం ఎన్నింటిని పరిష్కరించిందో తెలపాలని అనంతపురం రూరల్ మండల వైఎస్సార్‌సీపీ ఫ్లోర్‌లీడర్, ఆలమూరు ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫథకాలు అందజేయాలని పేర్కొన్నారు.

పీవీకేకే విద్యార్థి ప్రతిభ

అనంతపురం టౌన్: జేఎన్‌టీయూ అనంతపురం సాఫ్ట్‌బాల్ జట్టుకు పీవీకేకే విద్యార్థి కార్తీక్ పవన్ ఎంపికయ్యాడు. కళాశాలలో ఎంబీఏ రెండవ సంవత్సరం చదువుతున్న కార్తీక్ పవన్ పంజాబ్‌లో జరిగే నేషనల్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నాడు. సోమవారం పీవీకేకే కళాశాల ప్రిన్సిపాల్ మన్మధేశ్వరరెడ్డి విద్యార్థినిని అభినందించాడు. కళాశాల యాజమాన్యం శ్రీకాంత్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జన్మభూమి సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు

అనంతపురం అర్బన్: జిల్లాలో మంగళవారం నుంచి ఈ నెల 11 వరకు చేపడుతున్న ఐదవ విడత జన్మభూమి– మా ఊరు కార్యక్రమాల సందర్భంగా నగరంలోని కృష్ణకళామందిర్ ఆవరణలో జిల్లా జన్మభూమి సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని జేసీ-2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'జన్మభూమి'లో భాగస్వాములవుదాం..

ఎస్కేయూ: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విధంగా మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాళ్లకు ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కె.రాజగోపాల్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొనడంపై సోమవారం తన చాంబర్‌లో క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఆయన సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్వచ్ఛాంధ్రప్రదేశ్, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్యావిధానం తదితర అంశాలపై ప్రజలను చైతన్యపరిచే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు. సమావేశంలో రెక్టార్ ఫ్రొఫెసర్ హెచ్ లజపతరాయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌బాబు, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్వీ పుల్లారెడ్డి , ప్రొఫెసర్ రెడ్డి వెంకటరాజు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి - మా ఊరు

అనంతపురం న్యూసిటీ: నగరంలో నేటి నుంచి ఈ నెల 11వ తేదీ వరకు జన్మభూమి–మా ఊరు కార్యక్రమం జరగనుంది. మంగళవారం నగరంలోని 1, 12, 25, 33, 45 డివిజన్లలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించేందుకు నగరపాలక సంస్థ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత జన్మభూమి కార్యక్రమంలోనే ప్రజలందించిన అర్జీలకు ఎటువంటి పురోగతి లేకపోయిందని పలువురు ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం అధికార పార్టీ కార్పొరేటర్లే పాలకుల వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తాగునీటి సరఫరా నుంచి అభివృద్ధి కార్యక్రమాల వరకు కొన్ని డివిజన్లకు మాత్రమే పట్టం కడుతునారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జన్మభూమి–మా ఊరు కార్యక్రమం వాడీవేడీగా జరిగే అవకాశం ఉంది.

సాక్షి
అనంతపురం | మంగళవారం |
జనవరి | 2 | 2018
Portal Updates:
www.sakshieducation.com
➔ Jobs: 1100 Junior Linemen Posts at TS TRANSCO Details
➔ 330 AE Posts at Transmission Corporation of Telangana
➔ Admissions: PhD Courses 2017-18 at Dr. NTRUHS Details
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to vidya@sakshi.com

Why is the right kidney lower than..



P. Neelakantaiah

School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex

10th Class Special
Biology (EM)

etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*

A. Nicotine and Pyrethroids.

iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*

A. Fruits and flowers

iv) *Name the alkaloid which is used to prevent malaria.*

A. Quinine

'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'స్వాతంత్ర్యపు జెండా' గేయ రచయిత ఎవరు?
1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శంకరంబాడి సుందరాచార్య
4) గరిమెళ్ల సత్యనారాయణ

2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
1) కృష్ణపక్షం 2) ఊర్వశి
3) ప్రవాసం 4) రుద్రవీణ

3. 'జారిన గుండె' పాఠ్యభాగ రచయిత?
1) మధురాంతకం నరేంద్ర
2) మధురాంతకం రాజారాం
3) శాంతి నారాయణ
4) మధురాంతకం మహేంద్ర

4. 'జారిన గుండె' పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
1) నెల్లూరు 2) కడప
3) చిత్తూరు 4) గుంటూరు

5. సుమతీ శతకకర్త ఎవరు?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచెన

6. సుమతీ శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) చంపకమాల 4) కందం

7. 'ఒరులేయవి యొనరించిన నరవర! యప్రియము తనమనంబునకగు తా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్' ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
1) బద్దెన 2) తిక్కన
3) వేమన 4) ఎర్రన

8. 'మ్రోగిన గంటలు' పాఠ్యభాగ రచయిత?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ

9. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల శంకరశాస్త్రి
2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
3) జంధ్యాల రామశాస్త్రి
4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

10. ఆరుద్ర అసలు పేరు?
1) భాగవతుల శంకరశాస్త్రి
2) భాగవతుల సదానంద శాస్త్రి
3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి

11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, గేయకావ్యం
2) గేయకావ్యం, పద కవిత్వం
3) గేయకావ్యం, వచన కవిత
4) వచన కావ్యం, పద్య కవిత

12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
1) డాక్టరేట్ 2) డి. లిట్.
3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద

13. 'కుసుమోపదేశం' పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) వానమామలై వరదాచార్యులు
3) కాళోజీ నారాయణ రావు
4) కరుణశ్రీ

14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
3) మధురకవి 4) పైవన్నీ

15. వానమామలై వరదాచార్యుల రచనలు 'పోతన చరిత్రం' 'రైతుబిడ్డ' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, బుర్రకథ
2) గేయకావ్యం, పద్యకావ్యం
3) వచన కావ్యం, బుర్రకథ
4) పద్యకావ్యం, హరికథ

16. 'గువ్వల చెన్న శతకం' పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ఉత్పలమాల 4) కందం

17. 'సుభాషిత రత్నావళి' శతక రచయిత?
1) ఎలకూచి బాలసరస్వతి
2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
4) వీరేశలింగం పంతులు

18. 'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..' అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
1) వేమన 2) సుమతి
3) గువ్వల చెన్న శతకం
4) కుమారి శతకం

19. జాషువా రచించిన 'శిల్పి' పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
1) రెండో భాగం 2) మూడో భాగం
3) ఐదో భాగం 4) మొదటి భాగం

20. 'అతిథి మర్యాద' పాఠ్యభాగ రచయిత?
1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
3) స్మితశ్రీ 4) హితశ్రీ

21. ఉషశ్రీ పూర్తిపేరు?
1) చామర్తి కనకయ్య
2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

22. నరసింహ శతకకర్త ఎవరు?
1) మారద వెంకయ్య
2) శేషప్ప కవి
3) గోగులపాటి కూర్మనాథ కవి
4) ఉత్పల సత్యనారాయణాచార్యులు

23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) ఉత్పలమాల 2) చంపకమాల
3) సీసం 4) కందం

24. 'పత్రికొకటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..' అని చెప్పిన శతకకర్త?
1) వేమన 2) బద్దెన
3) నార్ల వెంకటేశ్వరరావు
4) గువ్వల చెన్నడు

25. సభారంజన శతకకర్త ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) ఏలూరుపాటి అనంతరామయ్య
3) పక్కి వెంకట నరసయ్య
4) గుండవరపు లక్ష్మీనారాయణ

26. 'సభారంజక శతకం' ఏ ఛందస్సులో ఉంది?
1) తేటగీతి 2) కందం
3) ఆటవెలది 4) చంపకమాల

27. 'మిత్ర సాహస్రి' శతక కర్త?
1) మారద వెంకయ్య
2) కంచర్ల గోపన్న
3) నార్ల వెంకటేశ్వరరావు
4) కొండూరి వీర రాఘవాచార్యులు

28. 'మిత్ర సాహస్రి' శతకం ఏ ఛందస్సులో ఉంది?
1) కందం 2) ఉత్పలమాల
3) ఆటవెలది 4) సీసం

29. 'చదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..' ఈ పాదాలు ఏ శతకం లోనివి?
1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
3) సభారంజన శతకం
4) మిత్ర సాహస్రి శతకం

30. నండూరి సుబ్బారావు రచించిన 'హద్దులు-హద్దులు' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) కథానిక 2) నాటిక
3) నాటకం 4) గల్పిక

31. శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
3) మహా ప్రస్థానం 4) సిప్రాలి

32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
1) జయభేరి 2) ప్రతిజ్ఞ
3) నవ కవిత 4) దేశ చరిత్రలు

33. 'మానవుడే నా సంగీతం- మనుష్యుడే నా సంగీతం' అని పలికిన ఆధునిక కవి?
1) దాశరథి 2) సినారె
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

34. శ్రీశ్రీ 'చైతన్య స్రవంతి పద్ధతి'ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
1) రేడియో నాటికలు
2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
4) చరమరాత్రి కథలు

35. 'గులాబీ అత్తరు' కథానిక రచయిత ఎవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
2) వేలూరి శివరామశాస్త్రి
3) మాడపాటి హనుమంతరావు
4) మునిమాణిక్యం నరసింహారావు

36. 'ప్రకృతి ఒడిలో' పాఠ్యభాగ రచయిత?
1) ఎ.బి.కె. ప్రసాద్
2) నార్ల వెంకటేశ్వరరావు
3) కొడవటిగంటి కుటుంబరావు
4) నండూరి రామ్మోహనరావు

37. 'సందేశం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) దాశరథి 2) బోయి భీమన్న
3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి

38. 'కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు' అనే స్వీయ చరిత్ర ఎవరిది?
1) బోయి భీమన్న
2) తుమ్మల సీతారామమూర్తి
3) ఎస్.టి. జ్ఞానానంద కవి
4) జాషువా

39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర

40. 'ఎందుకు పారేస్తా నాన్నా!' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) మునిమాణిక్యం నరసింహారావు

41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
1) కుంకుడాకు 2) ఎంపు
3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ

42. 'కళింగ కథానికలు' సంపాదకులు ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) గెంటాడ గౌరినాయుడు

43. 'ప్రకటన' పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) గోరువంకలు 2) తిలక్ కథలు
3) అమృతం కురిసిన రాత్రి
4) తిలక్ నాటికలు

44. తిలక్ రచనలు 'అమృతం కురిసిన రాత్రి' 'సుశీల పెళ్లి' వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, కథానిక
2) వచన కవిత్వం, నాటిక
3) గేయకావ్యం, కథానిక
4) ఖండకావ్యం, నాటకం

45. తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
1) మూర్తిదేవీ పురస్కారం
2) కబీర్ సమ్మాన్ పురస్కారం
3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
4) జ్ఞానపీఠ్ పురస్కారం

46. 'ఆలోచనం' పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ

47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' పురస్కారం లభించింది?
1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
3) తిమిరంతో సమరం 4) పునర్నవం

48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
4) దాశరథి

49. 'కరపత్రం' పాఠ్యభాగ మూల రచయిత?
1) ఆచార్య జి. నాగయ్య
2) ఆచార్య గల్లా చలపతి
3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి

50. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' ఏ కోవకు చెందిన కావ్యం?
1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం

51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
1) పాల్కురికి సోమనాథుడు
2) యథావాక్కుల అన్నమయ్య
3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య

52. 'రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంగ పరోత్తుంగ' అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం

53. 'రామదాసు'గా పేరొందిన శతకకర్త?
1) మారద వెంకయ్య
2) యథావాక్కుల అన్నమయ్య
3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
4) కంచర్ల గోపన్న

54. రాజశేఖర శతకకర్త ఎవరు?
1) బమ్మెర పోతన 2) ధూర్జటి
3) సత్యవోలు సుందర కవి
4) అయ్యలరాజు రామభద్రుడు

55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
1) కూచిమంచి తిమ్మకవి
2) పోతన 3) పాల్కురికి సోమన
4) ధూర్జటి

56. 'గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?' అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం

57. 'ఆడిన మాట' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) భోజరాజీయం 3) శివతాండవం
4) ఆంధ్రావళి

58. అనంతామాత్యుడు రచించిన 'భోజరాజీయం' 'రసార్ణవం' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
1) కథాకావ్యం, ఛందోగ్రంథం
2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
4) గేయకావ్యం, ఛందోగ్రంథం

59. 'స్వభాష' పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) సాక్షి వ్యాసాలు - రెండో సంపుటి
2) సాక్షి వ్యాసాలు - మూడో సంపుటి
3) సాక్షి వ్యాసాలు - మొదటి సంపుటి
4) సాక్షి వ్యాసాలు - నాలుగో సంపుటి

60. పానుగంటి రచించిన 'సారంగ ధర', 'సాక్షి' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే 'క్లాట్ - 2018' (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..

- అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.



అంకెలు కలపండి


రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



అనంతపురం | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

నట దిగ్గజం బళ్లారి రాఘవ

అనంతపురం కల్చరల్:

• నేటి నుంచి స్మారక ఉత్సవాలు • నగరానికి విచ్చేస్తున్న సినీనటులు




బళ్లారి రాఘవ, భారత ప్రభుత్వం విడుదల చేసిన బళ్లారి రాఘవ స్టాంపు

''మీ నటన, సృజన, సమాజ చింతన నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ అదృష్టం నాతో పాటు మా వాళ్లందరికీ లభించాలి.''

– బళ్లారి రాఘవ నట విశ్వరూపం చూసి 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాగూర్ అన్న మాటలివి.

'మీరు మా దగ్గరికి రావడమెందుకు..మేమే మీ దగ్గరకు రావాలి. మీరు ఇంగ్లాండ్‌లో పుట్టి ఉంటే షేక్స్‌ఫియర్ కంటే గొప్పవారయ్యే వారు'

– రాఘవ అభినయానికి ముగ్ధుడై ప్రఖ్యాత కవి జార్జ్ బెర్నార్డ్‌షా వ్యాఖ్యలివీ...

ఒక తెలుగు వాడిని, అందునా 'అనంత' వాసి అయిన బళ్లారి రాఘవను వాళ్లంతగా ప్రశంసించారంటే ఆయన ప్రతిభ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నాటక రంగానికి విశేష సేవలందించిన బళ్లారి రాఘవ మాత్రం వాటిని పొగడ్తలుగానే తీసుకుని తన నిరాడంబరతను చాటుకున్నారు.

నేటి నుంచి ఉత్సవాలు

సహజ నటనతో ఎందరో కళాతపస్వులు అనంత నాటకరంగాన్ని సుసంపన్నం చేశారు. అందులో ప్రముఖుడిగా పేరుగాంచిన బళ్లారి రాఘవాచార్యుల స్మారక ఉత్సవాలు మంగళవారం నుంచి మూడు రోజుల పాటు అనంతలో జరుగనున్నాయి. రాష్ట్రస్థాయి కళాకారులు అనంతకు విచ్చేసి కళాజాతాను ప్రదర్శించనున్నారు.

జిల్లాకే గర్వకారణం

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు రాఘవ చిన్నతనంలోనే సకల కళలను పుణికి పుచ్చుకుని మహానటునిగా ఆవిర్భంచాడు. 1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లా తాడిపత్రిలోని సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో శేషమ్మ, నరసింహాచార్యుల దంపతులకు ఆయన జన్మించారు. బళ్లారిలో మెట్రిక్యులేషన్, మద్రాసులోని క్రిస్టియన్ కళాశాలలో న్యాయవాద విద్యను పూర్తి చేశారు. క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచినా... ఆంధ్రనాటక పితామహుడైన ధర్మవరం రామకృష్ణాచార్యులు స్వయానా మేనమామ కావడంతో నాటకరంగంపైనే ఆసక్తి పెంచుకున్నాడు. తనకు మాత్రమే సొంతమైన నటనతో నాటకరంగానికి కొత్త వెలుగును తెచ్చాడు. ప్రసిద్ధ పౌరాణిక పాత్రలైన హరిశ్చంద్రుడు, దుర్యోధనుడు, మాయల మరాఠి పాత్రలకు తన నటనతో జీవం పోశాడు. 'నాటక కళా ప్రపూర్ణ' బిరుదాంకితులైన తెలుగు నాటకాలనే కాక ఇంగ్లిష్‌లో సుప్రసిద్ధులైన షేక్స్‌ఫియర్ నాటకంలోని షైలాక్, హామ్లెట్, సీజర్ వంటి పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేశారు.

మైమరచిపోయిన మహాత్ముడు

కేవలం నటుడిగానే కాకుండా బళ్లారి రాఘవ జాతీయోద్యమంలో తన వంతు కృషి చేసి దేశభక్తిని చాటుకున్నారు. 1919లో బెంగళూరులో అమెచ్యూర్ నాటక సంఘం వారి ఆధ్వర్యంలో 'విజయనగర పతనం' నాటకం చూసిన విశ్వకవి ఠాగూర్ రాఘవ అభినయానికి మైమరచిపోయి భారత నాటక రంగంలో గొప్పవాడని ప్రశంసించారు. అలాగే 1927లో బెంగళూరులో జరిగిన 'దీనబంధు కబీర్' నాటక ప్రదర్శనకు మహాత్మాగాంధీ వచ్చారు. అయితే పది నిముషాలు మాత్రమే ఉండి వెళ్దామనుకున్న ఆయన రామదాసు పాత్రలో రాఘవ నటనకు ముగ్ధులై చివరి వరకు ఉండి ఆయన్ను అభినందించి వెళ్లారు.

రాఘవపై స్టాంపు విడుదల

నాటక రంగానికే కాకుండా సినీ రంగంలోనూ బళ్లారి రాఘవ చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయన పేరుపై పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు ట్యాంక్ బండ్‌పై నెలకొల్పిన మహనీయుల సరసన ఆయన విగ్రహాన్ని సగౌరవంగా ప్రతిష్టించింది. జిల్లాకు ఎనలేని కీర్తిని తెచ్చిన రాఘవ ఏప్రిల్ 16న శాశ్వతంగా కన్నుమూశారు.

నేటి నుంచి కళారూపాలు

కేవలం నటుడిగానే కాకుండా న్యాయవాది, జాతీయోద్యమ నేతగా, నాటక ప్రయోక్తగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాలు మంగళవారం స్థానిక లలితకళాపరిషత్‌లో ప్రారంభం కానున్నాయి. ఉదయం ఎల్కేపీలో ఆయన జీవితంలోని వివిధ పార్శ్వాలను స్పృశిస్తూ సదస్సులు జరుగుతాయి. మధ్యాహ్నం నగరవీధుల్లో భారీ కళాజాతా ఉంటుంది. సాయంత్రం ఆర్ట్స్ కళాశాలలో రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసే ప్రజానాట్య మండలి కళాకారులు వివిధ కళారూపాలను ప్రదర్శిస్తారు. తొలిరోజు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రముఖ సినీనటులు ఎల్బీ శ్రీరామ్, మాదాల రవి ప్రారంభిస్తారు. రెండో రోజు కళారూపాల్లో ప్రముఖ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ, సినీనటి సుహాసిని పాల్గొంటారు. చివరిరోజున కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుగ్రహీత రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన రచయితలు, కవులు బళ్లారి రాఘవ జీవిత విశేషాలపై ప్రసంగాలతో ముగింపు పలుకుతారు.

మా తాతగారితో కలిసి నటించేవారు



నా చిన్నప్పుడు మా అమ్మవాళ్లు పెనుకొండలో ఉండేవారు. మా అమ్మ వాళ్ల నాన్న అశ్వర్థనారాయణ శాస్త్రి, ఆయన తమ్ముడు సుబ్రమణ్య శాస్త్రి బళ్లారి రాఘవతో కలిసి నాటకాలాడే వారు. మాజీ డీజీపీ రొద్దం ప్రభాకరరావు తండ్రిగారైన హనుమంతరావు కూడా బళ్లారి రాఘవ సహచరులుగా ఉండేవారు. ఇవన్నీ మా చిన్నప్పుడు మా అమ్మానాన్నలు గొప్పగా చెప్పుకునే వారు. ఆయన తిరగాడిన స్థలంలోనే స్మారక ఉత్సవాలు జరుగుతుండడం ఆనందకరం. పెనుకొండలో ఇప్పటికీ వారి జీవితాలను సూచించే జ్ఞాపకాలు పదిలంగా ఉన్నాయి. – గుంటి నరసింహమూర్తి, విశ్రాంత ఉద్యోగి

ఆయన తెలుగు వారికే గర్వకారణం



బళ్లారి రాఘవ పేరు వింటేనే నాటక రంగం గుర్తుకువస్తుంది. ఆ మహనీయుడి పేరుతో లలితకళా పరిషత్తు తరపున ఏటా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కళాకారులకు అవార్డులనిచ్చి గౌరవిస్తున్నాం. నాటకాలకు పూర్వ వైభవం తెచ్చేలా ఇటువంటి ఉత్సవాలు నిర్వర్తిస్తుండడం సంతోషకరం.

– నారాయణస్వామి, కార్యదర్శి, లలితకళాపరిషత్తు

ఎనిమిది కాళ్లతో మేక జననం



బ్రాహ్మణపల్లి తండాలో ఎనిమిది కాళ్లతో జన్మించిన వింత మేక పిల్ల

బెళుగుప్ప: మామూలుగా ఓ మేక పిల్లకు ఎన్ని కాళ్లుంటాయి...అదేం ప్రశ్న...దేనికైనా నాలుగే అంటారా...కానీ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాకు చెందిన రామునాయక్‌కు చెందిన ఓ మేక సోమవారం ఎనిమిది కాళ్లు, మూడు చెవులు, ఒక తల ఉన్న మేకపిల్లకు జన్మనిచ్చింది. అయితే జన్మించిన కొద్దిసేపటికే మేకపిల్ల మృతి చెందింది. జన్యులోపాల కారణంగానే ఇలాంటి మేకపిల్లలు జన్మిస్తుంటాయని మండల పశువైద్యాధికారి దినకర్‌బాబు తెలిపారు. ఇలా పుట్టిన వాటికి జీర్ణవ్యవస్థ సరిగా ఉండదనీ, అందువల్లే పుట్టిన కొద్దిసేపటికే చనిపోతాయని ఆయన వెల్లడించారు.

ఏడుగురికి సావిత్రిబాయి అవార్డులు

అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లాకు చెందిన ఏడుగురు మహిళా టీచర్లకు సావిత్రిబాయి రాష్ట్రస్థాయి అవార్డులు దక్కాయి. వీరంతా ఈనెల 3న అమరావతిలో జరిగే సావిత్రిబాయి జయంత్యుత్సవాల్లో మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు. జిల్లా నుంచి ఎంపికైన వారిలో...కురుగుంట కేజీబీవీ తెలుగు సీఆర్టీ కేసీ జాన్సీ, తాడిపత్రి మైనార్టీ కేజీబీవీ ఇంగ్లిష్ సీఆర్టీ పి.విజయవాణి, అమడగూరు కేజీబీవీ స్పెషలాఫీసర్ పి.శిరీష, హిందూపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.జీవరత్న, బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల టీచరు సి.విజయమ్మ, పెద్దవడుగూరు మండలం మిడుతూరు ప్రాథమికోన్నత పాఠశాల టీచరు శిర్పి శైలజ, శింగనమల ఐఈఆర్టీ కె.అక్కమ్మ ఉన్నారు.

క్రీడాభివృద్ధికి తోడ్పడండి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీఎస్‌డీఓ బాషా

అనంతపురం సప్తగిరి సర్కిల్: క్రీడాభివృద్ధికి అందరూ తగిన తోడ్పాటునందించాలని శాప్ వీసీఎండీ బంగార్రాజు పిలుపునిచ్చారు. సోమవారం అన్ని జిల్లాల డీఎస్‌డీఓలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డీఎస్‌డీఓ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో క్రీడల పరిస్థితి గురించి డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలకు చెందిన క్రీడాకారులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. జన్మభూమిలో నూతనంగా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని వాటిని అందరి సహాయ, సహకారాలతో విజయవంతం చేసుకునేందుకు తోడ్పడాలన్నారు.





కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



‘ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..’ అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



‘అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..’ అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



‘సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు’ అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం





జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra

సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి